

16తేది నెల్లూరు జిల్లా తుఫాన్ బాధిత ప్రాంతాలను హెలికాప్టరునుండి చూస్తున్న ప్రధాని రాజీవ్

ప్రతీ ఊరూ ఒక వల్లకాడు!

ఈ గాయాలు ఇప్పటప్పుడే మానేవి కావు. చాలా లోతుకుదిగిన గాయాలివి. పైగాయం మానినా లోపల తీరేదికాదు; గుర్తులు చెరిగేవీకావు. చరిత్ర ఉన్నన్నాళ్లూ ఈ గుర్తులు మిగిలిపోతాయి.

ప్రతిఊరూ ఒక వల్లకాటి దిబ్బయిపోయింది. ఎక్కడచూసినా మృతదేహాలే; కాలువలలో, కాలవంకలలో, ముళ్లపొదలలో, ఇసుకమేటలలో- ఎక్కడచూసినా పీనుగుపెంటలే. దిక్కూ మొక్కూ లేని చావులే. శవాలే.

ఎంతమంది నిర్భాగ్యుల్ని ఈ ప్రచండ ప్రకృతి ఆహుతిచేసుకున్నదో తెలియదు. ఏ ఊరువెళ్ళినా గుండెలు పిండేసే గాథలు వినవస్తున్నాయి. అగాధంలాంటి ఆ దృశ్యాలను చూస్తుంటే, ఎవరికైనా కన్నీటి బొట్లు ధారవిడవమన్న అర్థంలో (If you have tears: prepare to shed them now") అన్న షేక్స్పియర్ మాటలు గుర్తుకొస్తున్నాయి.

సూళ్ళూరుపేట, నాయుడుపేట, వాకాడు. ఇవి మూడూ మరుభూముల మాదిరి వున్నాయంటే అతిశయోక్తి కాదు. చావులు ఆ ప్రాంతాల్లోనే ఎక్కువ. సూళ్ళూరుపేట తాలూకాలో అయితే మరీ దారుణంగా వున్నాయి. ఇప్పటికి అందిన సమాచారం ప్రకారం చావుల సంఖ్య 420. అయితే ఇది పూర్తి కాలేదు; ఇంకా పెరుగుతూనే వుంది. ఇంకా కొన్ని గ్రామాలనుండి వర్తమానం అందాల్సివుంది. వాకాడు తాలూకాలో ఇప్పటికీ కొన్నిగ్రామాలు జలదిగ్బంధంలో వున్నాయి. అవన్నీ తెరిపినబడి, రాకపోకలు మొదలై తేగానీ చావులసంఖ్య తేలదు. అప్పటికైనా సరైన సంఖ్య వస్తుందనుకోలేము. ఏమైనా, అధికార సంఖ్యకాదు; చావులు అంతకు చాలా ఎక్కువ ఉండివుంటాయి.

వాకాడుతాలూకాలో ఒక్క తూపిలి గ్రామంలోనే పదిమంది చనిపోయి వుంటారని అంటున్నారు. వందపైబడి శవాలందాకా దొరికాయని, మరొక 60 మంది అంతుచిక్కడంలేదని, వారు కూడా చనిపోయి వుంటవచ్చునని ఆ గ్రామస్థులంటున్నారు.

మోమిడి, దుగరాజపట్నం తీర గ్రామాలన్నీ చావుదెబ్బ తిన్నాయి. సముద్రం దూసుకొస్తూ మీదపడుతుంటే, పాపం, ఆ గ్రామాల ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని పరుగులెత్తారట. ఎంతోమంది ఆ పరుగుపందెంలో ఓడిపోయి, ప్రకృతి ఒడిలో ఒరిగిపోయారు.

"ఏరు వెల్లువగొట్టింది, తిన్నది తినగా మిగిలినది సాయంకాలానికి పనికి రాలేదు" — ఆ సముద్రతీరవాసుల జీవనస్థితి ఇది. చుట్టూనీరు; తాగటానికి చుక్క నీరు లేదు అట్లా నాలుగురోజులు గడిపారు. కళ్ళలో ప్రాణాలు పెట్టుకొని. మూలపడవ, పలగామాం వగైరా గ్రామస్థులైతే ఆ నాలుగురోజులూ తిండీతిప్పలు లేవట. ఇళ్ళన్నీ కూలిపోగా, తుఫాన్ షెల్టర్లలో, వాకాడు హాస్టల్ భవనాల్లో వేలాదిగా తలదాచుకొన్నారు.

కాగేడు (రంగనాథపురం) ఇళ్ళన్నీ నేలమట్టమైపోవడంతో, గిరిజనులు వగైరా గ్రామస్థులు దాదాపు మైలు దూరంలోవున్న కొత్తగుంటకు పోవాలని బయల్దేరారట. ఈదురుగాలి, జోరువాన, కొంతదూరం వెళ్ళేసరికి పులికాలవ, రాళ్ళకాలవ పొంగి వెల్లువ ఎదురు పడిందట. ఆ వెల్లువ హెచ్చుతక్కువ 60మంది కొట్టుకపోయి వుంటారట. బ్రతికి బయటపడ్డవారు కట్టుగుడ్డలతో దుగరాజపట్నం చేరుకొన్నారు.

నవళ్ళ సాహసి

వాకాడు మండలం నవళ్ళ గిరిజన కాలనీలో పోలయ్య అనే గజీతగాడు తనవారి కోసం ప్రాణత్యాగంచేశాడు. చెరువుతెగి గండికొట్టి ముంచెయ్యటంతో అందరూ తలాఒకదారి పట్టారట. కిలోమీటరు దూరంలోవున్న మిద్దెఇంట్లో చాలా

> **అధికారికంగా చావులు 420 లెక్కకురానివి ఎన్నో?**

మంది తలదాచుకున్నారు. పోలయ్య తన కుటుంబీకులందర్నీ ఆ వెల్లువలో ఈదుకొంటూ మిద్దెకు చేర్చాడట. తండ్రిని, భార్యను, పనిబిడ్డను కూడా చేర్చాడట. బిడ్డ తడవకుండా గొడుగు తీసుకు రమ్మని భార్య కోరడంతో మళ్ళీ ఆ వెల్లువలో ఈదుకుంటూ వెనుతిరిగాడట. అంతే, మళ్ళీ తిరిగిరాలేదు.

—కొండూరి వ పేటలో



అర్మగాం లైట్‌హౌస్ రోడ్డు పొడవునా

జమీన్‌రైతు

అసెంబ్లీని రద్దుచేసి ప్రజలను నట్టేట ముంచాడు "అన్న"

రామారావు అధ్యాయం పరిసమాప్తం?

ఏదనేసినా నాటకీయంగా చేయగల; వచ్చీరాని హిందీ భాషలో.... ఇది ముఖ్యమంత్రి శ్రీ రామారావు వ్యక్తిత్వాన్ని, రాజకీయమని గతంలో అనేకపార్టు వెల్లడైంది. ఎన్నటికప్పుడు అనువుగా మాటలు వ్రాయడు వెన్నుపోటుదారుడు. ఈవల భీకర్షు విషయంలోకూడా రామారావుగారి అభిప్రాయాలూ వ్రక్రియనే వుపయోగించారు.

రెండు రెండుమంది గవర్నరులను చూస్తి పూహాగానాలు, వార్తలు, వ్యాఖ్యలు వెలువడుతూనే వున్నాయి; పత్రికలు వ్రాస్తూనే వున్నాయి; ముఖ్యమంత్రి 'ఆఁ అనేదీ లేదు' అంటూనే వున్నాడు. ఈ కీలక ఎన్నికల వ్యూహకర్తలూకూడా ముఖ్యమంత్రి ఆ పాత్రపాటనే పాడారు. అన్ని పార్టీలు అంతర్గతంగా బల్లగుద్ది చెప్తూంటే, పటించారు; వలవలో కత్తులు కాల్చి విజయాన్నిట్లుగా భ్రమింపజేశారు; ఏయే వంచన చేశారు. వ్రజాస్వామ్యమని, అంది ఇవి ఆకర్షణ వర్ణించే ఈ ఆదర్శాన్ని మనం ఆంధ్రుల అసెంబ్లీని రద్దుచేయించి రాము చేతమంత్రంలో ఎవరి చేతి అరుకోల్ల వ్రజలను వర్షించమంటారు, ఎదేశ్ఛ ఆకారంగా పరిపరివర్తనకి అరకోల్ల వ్రజలు వర్షాధికారాలు వచ్చేంతవరకు తనచేతిలో పెట్టారు; మర్యాదో ఆ అధికారాన్ని ఆపహాటవడానికి ఈ భూప్రపంచంలో ఎవ్వరికీ హక్కులేదని వాదించే వాదన చైతన్యరథంఎక్కి ఆకాశం చిల్లులు వరేటట్లు అరచిన రామారావు ఈరోజు తానే రద్దుకు ఎట్లా సిఫారసు చేశాడో అర్థంకాకుండావుంది.



శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ నెల్లూరుప్రముఖుల్నిచిరునిమ్మంలో కూర్చోపెట్టువాయిదా

వేయించి రద్దునిర్ణయంమీదఆమోదముద్ర వేయించుకోవలసిన అగత్యం ఏమికలిగింది? ఢిల్లీనుంచి తిరిగివచ్చీరాగానే కావలసినవన్నీ ఎన్నికలకు అనువుగా చేసుకున్నారు. ఎన్నడూ జరిగినా తెలుగుదేశం. అంటే రామారావే అభ్యర్థులని ఏ విధంగా వేటాయిస్తే దీనిమీద కొంతకాలంనుంచీ వూహాగానాలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 16 నాటి రెండవ పార్టీ ఎన్నడూ నుంచీముంత్రి అయినాడో, అన్నాడో ఆయనమీద వ్రజల్లో విముఖత వ్రారంభమైంది. విముఖతకు కారణమేమిటి అంటే ఇదమిద్ధంగా చెప్పలేముకాని ఆయనదిగజారిపోయాడనే అభిప్రాయం వ్రజాహృదయాల్లో అంతరించింది. ఇందిరాగాంధీ హత్యతో వ్రజలు ఆవ్తనే మరచిపోయారు; ఆయన పదవులు బలపడ్డాయి. వ్రతిన్న పాకాలు చిత్తుచిత్తయ్యాయి. తుపాకితోటిన్‌కారైన వ్రకాశం నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో బాధితులకు సహాయ కార్యవరభం ఎన్ని కలు అకవచ్చునంట

రాజేశ్వరి స్టీల్స్

హోల్‌సేల్ ఇనుమవ్యాపారము

డీలర్స్: రాశీ సిమెంటు

రేణిగుంట ... ప్రక్కన

నెల్లూరు - 524 003

ఫోన్: Off. 3732-5727

మాకు అన్ని రకాల ఇనుము, ఆంగ్లేలు, ... సిమెంటు హోల్‌సేల్‌గా చవకైన ధరలకు లభించును. నేడే సంప్రదించండి.

అత్యుత్తమమైన మోటార్లు

సుగుణా

మన్నికగల పంపుసెట్లు,

సుగుణా

Phone: 5189 Res. 5859

M/s మూర్తి ఇంజనీరింగ్ కం.

మహేదారుపేట రోడ్డు, నెల్లూరు-1.

జమీన్‌రైతు

శాశ్వత చర్యలు

జిల్లా తుఫాను బాధితుల గురించి పదిరోజులు గడచింది; అయినా ఇంకా కొన్ని గ్రామాలకు బయట ప్రపంచంతో సంబంధం నెలకొనలేదు; హెలికాప్టర్ల ద్వారా ఆహారపు పొట్లాలు పంపిణీ చేయడంతప్ప, ఇంకా అధికారులెవరూ ఆ గ్రామాలకు చేరుకోలేకున్నారు. పరిస్థితి దారుణంగా, దారుణంగానే వుంది.

ప్రభుత్వంకాని, జిల్లా అధికార యంత్రాంగంకాని ఏమీ చేయలేదని, చేయడంలేదని ఆరోపించలేము; ఆక్షేపించలేము. కాని అత్యంత విషాద పరిస్థితుల్లో ఎక్కడికక్కడ చేయతగినంత, చేయగలిగినంత సహాయం తుఫాను బాధితులకు అందలేదేమోననే సందేహం కలుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం కొంతంత సానుభూతిని ప్రకటించడం, తదనన్నీ కన్నీటి కార్చడంతప్ప, శ్రీ రాజీవ్‌గాంధీ వచ్చి తగిన సూచనలు చేసి, సహాయపు ఏర్పాట్లు గమనించంతా సహాయ కార్యక్రమాలు ప్రారంభం కాలేదనే చెప్పాలి; ఆకలికి అన్నం పొట్లాలు అందించడం కూడా ఆ తర్వాతే ప్రారంభమైంది. ముఖ్యమంత్రి వరకూ అవసరం సైతం రాజీవ్ చెప్పేవరకు రాష్ట్ర ప్రభుత్వానికి తోచలేదు. వాగ్దానాలు, నివేదనలు తప్ప వాస్తవంగా మోసంగా పరిణమించింది రాష్ట్ర ప్రభుత్వం. రాజకీయ కృషిలో విమర్శించడం కాదు; అది కాలానుగుణమిది.

జరిగింది జరిగిపోయింది; మరుభూమిగా మారిన మాల్యాలపేట, నాయుడుపేట, వాకాడు తాలూకాల సంబంధించి మున్ముందు సహాయం అందించడంలో వేగంగా వ్యవహరించవలసిందిగా ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టరు గారిని కోరుతున్నాము. పంటనష్టపరిహారానికి ఎక్కువ సహాయం చేయవలసిందిగా కోరుతున్నాము. ఇకరపోట్లకంటే బియ్యము, గృహ పునర్నిర్మాణానికి ధనసహాయము ఎక్కువగా మంజూరు చేయడమేకాదు; ఆధారభూతులైన పశ్యులను పోగొట్టుకున్న కుటుంబాలకు పరిహారం రెండువేలు కాకుండా, ఇంకా ఎక్కువగా ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. అన్నగారి 'ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం'లో అనుభవించినవారు పరివేదన పరిహారానికి అర్హులైనపుడు, ప్రకృతి కోపాగ్నికి బలియైన ఈ అభాగ్యులు అర్హులు కాదనడా? ఈ విషయంలో ముఖ్యమంత్రి రామారావుగారి న్యాయబుద్ధి, దయార్ద్రత ఏపాటిదో ప్రదర్శించవలసి. కేంద్రంకూడా ఈ పరిహారం విషయంలో తగినరీతిగా నిధులనేసి ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

తాత్కాలిక సహాయం ముఖ్యంకాదు; అసలు ఈ సంతాపపు పద్ధతి ప్రజలను చెడిపేస్తున్నది. ప్రభుత్వము, ప్రజాప్రతినిధులు 'చీప్ పాపులారిటీ' పద్ధతికి స్వస్తిచెప్పకుండా తెంపుచేసుకొని విచక్షణారహితంగా సహాయం అందించే పద్ధతికి స్వస్తి చెప్ప గలిగితే ఎంతోబాగుంటుంది. దానికిబదులు శాశ్వత సహాయచర్యలకు ప్రాధాన్యత ఇచ్చేటట్లు కృషిచేయడం సార్థకం.

తుఫానులనేవి మనకు సర్వసాధారణమైపోయాయి, అందువల్ల ప్రజలను వాటినుండి రక్షించుకోవడానికి శాశ్వత ప్రాతిపదికమీద చర్యలు తీసుకోవడమే చేయదగినపని. తీరప్రాంత గ్రామాలలో శాశ్వత గృహనిర్మాణం, తుఫానులు, రక్షణశిబిరాలు వీటికి ప్రాధాన్యమివ్వాలి. అట్లనే చెరువులు కుంటలు తెగకుండా కట్టుదిట్టంగా నిర్మాణం జరగాలి. ఇటు తుఫాను కాని, అటు వర్షాభావంకాని తీవ్రమైన కష్టనష్టాలకు గురియవుతున్నది రైతు. 1976 నుండి ఈనాటివరకు వచ్చిన తుఫాన్లు, దుర్భిక్షంలో గ్రామీణ వ్యవసాయ ఆర్థికవ్యవస్థ చితికిపోయింది: దాని పునరుజ్జీవనానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. బియ్యము, గుడ్డలు, డబ్బుల దానధర్మంకంటే, ప్రకృతి కోపాగ్నికి ప్రజలు గురికాకుండా రక్షణ కల్పించడం అవసరం.

పందేరం చేయడం కాదు- పనికూడా చేయించాలి!

తుఫానులో కష్టనష్టాంబులైన పేద వారలకు 16 కిలో బియ్యం, గుడ్డలు వగైరా అందచేస్తోంది ప్రభుత్వం. ఎప్పుడు తుఫానువచ్చినా ఈ సహాయం షరామామూలైంది. బియ్యం పంపకం చేస్తారు; ఇళ్ళు కూలిపోయినవారికి డబ్బు యిస్తారని పేదజనంలో ఒకగట్టి నమ్మకం ఏర్పడదమేకాక, అది తమ హక్కుగాకూడా వారు భావిస్తున్నారు; ఇతర పనిపాటలు కూడా మానుకొని ఆ బియ్యం, డబ్బుంకోసం ఇళ్లవద్దనే కాచుకొని వుంటున్నారు.

ఇలాంటి విపత్కర పరిస్థితులలో పేదసాదలకు ప్రభుత్వం తగినసహాయం చేయడం ధర్మం, కనీసకర్తవ్యంకూడా, ఐతే దాంతోపాటు వారికి పనికల్పించడం కూడా జరిగితే, సోమరులుగా, పరభాగ్యోపజీవులుగా తయారయ్యే పరిస్థితి తప్పుతుంది. జాతీయరహదారి ఇటు నెల్లూరునుంచి అటు సూళ్ళూరుపేటదాకా తునాతునకలై పోయింది; దాన్ని మరమ్మతు చేయడానికి సైన్యం వచ్చింది. అట్లాగే రైల్వేలైను- గూడూరు, వెంకటగిరి మధ్య రైల్వేలైను మరమ్మతుచేయడానికి రైల్వేవారు ఎక్కడినుంచో కూలీలను తీసుకొచ్చారు.

అంతకన్నా ఆ కూలీసనులు తుఫాన్ బాధితులకేయిచ్చి- వారికా కూలీడబ్బులివ్వవచ్చుకదా! దానివల్ల పనీ జరుగుతుంది; తుఫానుబాధితులకు కూలీదొరుకుతుంది. వారికి సహాయం చేసినట్లూ అవుతుంది. ఉచిత సహాయం చేయడంవల్ల ప్రజల్ని సెడదారిపట్టిస్తున్నట్టవుతూంది; వాళ్ళను సోమరులుగా తయారుచేస్తున్నట్లు అవుతూంది. వాళ్ళకు పనికల్పించండి, తమప్రాంతాన్ని తామే బాగుచేసుకొనే అవకాశం వాళ్ళకు కల్పించండి.

అవసరమైతే నిర్బంధంగానైనా వాళ్ళచేత పనిచేయించవచ్చు; తప్పేమీలేదు.

జనవాణి

నాయిల్లు కూలిపోతే నేనే బాగుచేసుకోవాలి; మరి నావూరు, నారోడ్డు, నాచెరువు చెడిపోతే వేరేవాళ్ళువచ్చి మరమ్మతు చేయాలనడం, వాళ్ళు మరమ్మతు చేసేదాకా నేను చేతులు ముడుచుకొని కూచోవడం ఏమి న్యాయం?

ఈ ఉచిత సహాయంవల్ల యిప్పటికే జనం వాచ్చెడిపోయున్నారు. దాంతోపాటు వాళ్ళను పనిపాటాలేనివాళ్ళుగా వదిలేస్తే మరీ సోమరులుగా తయారుకావడం తప్పు, అందువల్ల వాళ్ళకుకానీ, ఊళ్ళకు కానీ మేలుజరగదు.

—'నేనే'

రైళ్ళలో మోసం

ఈ మధ్య కొత్తరకం మోసం ఒకటి మొదలైంది. పల్లె ప్రజల అమాయకత్వాన్ని ఆధారం చేసుకుని విరాటంగా కొనసాగిపోతున్న ది.

ఇద్దరో ముగ్గురో యువకులు ఒక సూట్‌కేస్ పట్టుకొని రైలెక్కుతారు. ఆ సూట్‌కేసులో చవుకరకం గుడ్డలుంటాయి. వాటిని ప్రయాణీకులందరికి చూపి, వేలం పాట పెడతారు. వేలంపాటనా పాతకపోయినా కాలక్షేపంకోసం ప్రయాణీకులు పీలుచుట్టూ మూగుతారు. కొంతసేపు తర్వాత, కొంచెం అమాయకంగా కనిపించేవాడికి, సరదాగా పాడండి అని బలవంతపెట్టి, పాటలో దింపుతారు. హఠాత్తుగా పాట ఆపి, గుడ్డ చేతికిచ్చి, కొంటావా తన్నమంటావా అని బెదిరింపు

—తరువాయి 10 వ పేజీలో

మేము-మీరు

గ్రామనామాలపై పరిశోధన

నెల్లూరుజిల్లా గ్రామనామాలపై పరిశోధనముగూర్చి ప్రస్తావిస్తూ (అక్టోబరు 26తేది) ఈ విషయమై ఇంతవరకు ఎవరూ పరిశోధించినట్లు లేదని వ్రాశారు. కానీ, 1982లో డాక్టర్ వి. చంద్రశేఖర రెడ్డిగారు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో డాక్టర్ కేతు విశ్వనాథరెడ్డిగారి ఆధ్వర్యంలో 'నెల్లూరుజిల్లా స్థలనామముల-సామాజిక భాషాశాస్త్ర పరిశీలనం' అనే అంశంపై పరిశోధన జరిపి, డాక్టరేట్ పట్టా పొందారు.

—డాక్టర్ టి. గోపాలకృష్ణారావు

విడవలూరు

ఊరూ - పేరు

ఒక కథ

నెల్లూరునుండి ముత్తుకూరు వెళ్ళే దారిలోవున్న పిడతాపోలూరుకు సంబంధించి ఒక కథ వాడుకలో ఉంది. దాని అసలుపేరు పోలూరట. ఆ పేరెట్లా వచ్చిందో తెలియదుగానీ పిడతాపోలూరనే పేరు రావడానికిమాత్రం శ్రీనాథుడు కారణమంటారు.

శ్రీనాథుడు దేశాటనంచేస్తూ ఆనాటి ఆచార వ్యవహారాలు వగైరాలమీద ఆశువుగా పద్యాలు చెప్తుండేవాడని ప్రతీతి అట్లాంటి పద్యాలు చాటువులుగా ప్రసిద్ధికెక్కాయి. అయితే మన నెల్లూరుసీమలో

—తరువాయి 10 వ పేజీలో

SONY®



COLOUR AND BLACK& WHITE

SALES& SERVICE

SAI NATHAN & COMPANY

NELLORE PHONE 5078 4212

నెల్లూరు కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీవారి

వేలము నోటీసు

The Nellore Co operative House Building Society Ltd; Nellore -Decree Holder

Batta Abraham -Judgement Debtor

Date of Sale; 28--11 1984

పై సొసైటీవారికి రావలసిన బాకీమొత్తము రాబట్టుకొనుటకుగాను జె. డి. యొక్క షెడ్యూలు స్థిరాస్తి యింటిని సదరు ఆఫీసునందు 28-11-1984 తేది ఉదయం 11 గంటలకు సేల్ ఆఫీసరువారిచే బహిరంగముగా వేలము వేయబడును. పాటదారులు వేలము షరత్తులను తెలిసికొని పాటపెట్టవచ్చును, ఇతర వివరములకు ఆఫీసువనివేళలలో ఆఫీసులో కనుగొనవచ్చును.

షెడ్యూలు:- నెల్లూరుజిల్లా నెల్లూరుసబ్‌రిజిస్ట్రేషను మరియు సబ్‌డివిజన్ పరిధిలోని నెల్లూరు బిట్ 1 గ్రామములో సర్వే నెం. 1934.86 ప్లాటు నెం. 133, విస్తీర్ణము 206.670 చ. మీ. చతుర్హద్దులు:- తూర్పు: ప్లాట్లు నెం. 134 పడమర: 30 అడుగుల రోడ్డు ఉత్తరం: ప్లాటు నెం. 118 దక్షిణం: 30 అడుగుల రోడ్డు

ప్రెసిడెంటు

రైతు కంటినీరు తుడిచేదెవరు?
అతని నష్టాన్ని పూడ్చేదెవరు?

మొలగొలుకు
ఆశలేదు-
ఐ. ఆర్. 20 కి
అవకాశంలేదు-
జొన్న, పొగాకు
మిరప మిగలలేదు
° ° °
నిమ్మ పూత పిందె
రాలిపోయింది-
అరటి, ఆకు
తోటలు ధ్వంసం
° ° °
చెరకు నేల
కరుచుకుంది!
° ° °
పశువుల, జీవాలు
మట్టిపాలయ్యాయి!

ఈ తుఫానువల్ల పైర్లకు పంటలకు ఎంత నష్టం జరిగింది అన్నది అంచనా వేయ డం కొంచెంకష్టంగానేవుంటుంది. ఇన్ని టికి నాశాము, వాయుబేసం, మాకొన్ని చేం తాలూకా గ్రామాలనేకం ఉప్పెన ప్రవాహంతో వంటలు కోల్పోయా యన్నాయి: హెలికాప్టర్ద్వారా ఆహార పొట్లాలు క్రిందవేయవలసివచ్చె, అంతే విరంగామా ఆగ్రామాలు అందుబాటు కావు. అయివంటి గ్రామం నంబ్య

వుంటేది ఎర్రగా పోయింది, వర్షము, గాలి విపత్కరమైనందువల్ల కావచ్చు. వరి పరిశోధనాలయాధిపతి శ్రీ జి.వెంక టేశ్వరరెడ్డి ఇది కుంగ్రోపైరస్ తెగులు కాదంటున్నారు. బాక్టీరియల్ బ్లైట్ అనే తెగులుగా వుండవచ్చునని ఆయన అభిప్రాయం. ఎర్రగావుందిగదా అని యూరియా ఇష్టమొచ్చినట్లు చల్లగూడ దని, ఆ తెగులు తీవ్రతమట్టి వరి మితంగా వాడాలని ఆయన సలహా. ఈ

పూర్తి సమాచారం అందలేదుకాని. కొన్ని చోట్ల చెట్లువేళ్ళతోకూడా పెకలించుకొని నేలకూలాయని తెలుస్తున్నది. చెట్టువిరి గోవడం గూడూరు తాలూకాలో ఎక్కు వంటున్నారు. నిమ్మచెట్లకు పూతపిందె దశకు వచ్చేవరకు ఎకరాకు నాలుగైదు వేలరూపాయలకుపైగా పెట్టుబడిపెట్టాలి. తీరా కాపుకొచ్చిన సమయంలో చెట్లు నేలకూలడమంటే ఈ నగాది వక్కాణి పాల్జేసినట్లే అవుతుంది. ఈ తుఫాన్ల

లాయి? సుమారు వెయ్యి ఎకరాలలోనైనా అరటిచెట్లు నేలకూలి వుంటాయని అంచనా. అసలు గత తుఫాన్ల అనుభవంతో రైతు అరటిసాగునే మానుకున్నారు; మొండి ధైర్యంతో వేసినవారు మునిగిపోయారు!

తమలపాకుతోటలసాగే తగ్గిపోయింది. తుఫాను భయం కారణం ఒకటైతే, నివా రణలేని తెగులు మరొక కారణం. 250 ఎకరాలలో ఆకుతోటలు ఈ తుఫానుకు నాశనమై వుంటాయంటున్నారు.

మెట్టప్రాంతాలకేకాదు. మనుబోలు వంటి అనేకగ్రామాలకు మిరప జీవనాధా రం. అటువంటి మిరప గత సంవత్స రం ఫిబ్రవరి వర్షాలకు నామరూపాలు లేకుండా పోయింది, దానిఫలితంగా ఈ నాడు మిరపకాయలందరకి కిలో ఇరవై రెండురూపాయలు, అటువంటిది ఈ తుఫా నుకు మూడువేలఎకరాలు మిరపచెట్లు, ఐదువందల ఎకరాల మిరపనారుమళ్లు తుడుచుకొనిపోయాయి,

రాపూరు, పొదలకూరు తాలూకాల్లో

గుండెనీరయ్యే నష్టాలు ఇంకెన్నో!

తక్కువకాదు, ఆ గ్రామం నష్టాన్ని వదలి, మొత్తం నష్టాన్ని లెక్కకట్టినా, అంచనావేసినా సరిగావుండదు! అటు వంటి లెక్కలు వాస్తవిక పరిస్థితికను గుణంగా వుండవు. కొన్ని ప్రాంతాలు పోవడానికి వీలులేనిపరిస్థితుల్లో వున్న సమయంలో కేంద్రబృందం రావడంవల్ల ఒక్క పైర్లనంటలేకాదు, ఏ నష్టాన్నైనా సరిగా అంచనావేయడానికి, నష్టానికి తగిన సహాయాన్ని సిఫారసు చేయడానికి అవకాశం వుండదేమోనని మా సందేహం.

ఇక్కడిక పైర్ల పంటల విషయమే చర్చించుకుందాము, రాష్ట్ర లక్ష ఎక రాలలో మొలగొలకు సాగైవుంటుందను కుంటే అందులో లక్ష ఎకరాలలో పైన మునకకుగురై యాభైశాతం నష్టం కలిగి వుంటుందని అంచనా. మొలగొలుకులో లేతపైరు, అంటే వెనకబడ్డి నాటిన పైరు. అది ఎన్నిఎకరాలుంటుందోకాని. దాదాపు పాడిపోయింది; ఏదైనా మిగిలి వుంటే దాన్ని తెగుళ్ళు నాశనం చేయటో తాయి. ఇక అందులో యాభైశాతం కాదుగదా ఐదుశాతమైనా ఫలితం వస్తుం దనేది అనుమానమే, మొలగొలుకులు ఎక్కువభాగం అక్టోబరు, నవంబరులలో నాటడం జరిగింది.

ముదురుపైరు పెల్లవలకు తక్కువగా దెబ్బతిన్నదికాని, దెబ్బతినకుండా

తెగులు 9672కు ఎక్కువగావుందని వెంకటేశ్వరరెడ్డిగారంటున్నారు కాని, ఈ విలేఖరి గమనించిన దానినిబట్టి 72 కంటే 74కే ఎక్కువగావుందా అని పిస్తుంది. ఈ ఎరుపు పోవడానికి వెంక టేశ్వరరెడ్డి కాని, డి డి ఎ శ్రీ వాసుదేవ రెడ్డి కాని, మందులేమీ సూచించలేదు, బహుశా మందులేమీలేవో, లేక అవసరం లేదోమరి! ఎండవస్తున్నది కాబట్టి ఆ ఎరుపు ఎక్కువవుతుందో, తగ్గిపోతుందో చూడాలి! ఏదైనా ఈ బ్లైట్‌వల్ల ముదురుపైరుకూడా చాలాతగ్గిపోతుంది. అది ఎంత అనేది ఇప్పుడు అంచనా వేయలేము, మొత్తంమీద మొలగొలుకు యాభైశాతంకాదు, ఇంకా ఎక్కువేనష్టం వుంటుందంటే మొలగొలుకునారు మళ్లు కూడా రెండుమూడువేల ఎకరాలలో దెబ్బ తిని వుండవచ్చునంటున్నారు,

మొలగొలుకు ఈవిధంగాపోతే సదం ఐరు. డిసెంబరునెల్లో నాటుపోసుకొనే ఐ. ఆర్. 20, ఇతర రకాలనుకూడా అవకాశం లేకుండాపోయింది. చెప్పుకో దగిన ప్రతిచెరువూ తెగిపోయిందికాబట్టి, ఇకవర్షంకూడా వుండబోదు. అందువల్ల వరికి సంబంధించినంతవరకు పూర్తిగా లేనినష్టం.

నిమ్మ చెట్లది కన్నుచెమ్మగించేసే నష్టం, దాదాపు ఐదువేల ఎకరాలలో పూతపిందె రాలిపోయింది; ఇంకా

పున్నాన జిల్లాలో నిమ్మచెట్టే లేకుండా పోతుందేమోనసే సందేహం కలుగు తున్నది.

అరటిచెట్లు ఘనమైన గాలికే నిలువ లేవు; ఈ పెనుగాలిని ఎట్లా తట్టుకోగల్గ

జొన్నకర్ర మిగలలేదు, అంతా కుళ్ళు కొనిపోయింది, సుమారు ఇరవైవేల ఎక రాలలో పైరుపోయినట్లు అంచనా.

వర్జీనియా పొగాకునష్టం తక్కువేమీ కాదు, పొదలకూరు, రాపూరు, ఆత్మ కూరు, వింజమూరు వగైరా తాలూకా లలో కనీసం ఎనిమిదివేల ఎకరాలలో పైరు దెబ్బతినిపోయిందంటున్నారు.

చెరకు నష్టం చెప్పరానిది, మూడువేల ఎకరాలలో రెండువేల ఎకరాలలో 40 శాతం నష్టం వుంటుందని; నేలకొరిగిన చెరకువంట తెలియకుండా ఎకరాకు పది టన్నులు తగ్గిపోతుందని చెప్తున్నారు. 450 ఎకరాల విస్తీర్ణపు చెరకులో సగం పోయివుంటుందంటున్నారు; కొంతపైరు ఇంకానీళ్ళలోనేవుంది. స్పెషల్‌సీజన్‌లో సాగుచేయించబడిన 800 ఎకరాలలో 200 ఎకరాలైనా పనికిరాకుండా పోయిందంటున్నారు, ఈవిధంగా చెరకు నష్టంకూడా సామాన్యమైందికాదు నష్టాల వివరాలు సేకరించేటప్పుడు దీనికూడా పరిగణనకు తీసుకోవడం అవసరం.

ఇక కంటికి కనపడని, అంచనాకు అందనినష్టాలుఎన్నివుంటాయో ఊహించ లేము, కొన్నిచోట్లచెరువులుతెగిపోవడమేకాక మాగాణిలో ఇసుకమేటవేయడంజరిగింది. ఆమేటలుతీసి, భూమిని మామూలుస్థితికి తేవడానికి ఎకరాకు కొన్నివేలు

—కొరవ 8 వ పేజీలో

ప్రజాశక్తి

ఐ. నాగమల్లారెడ్డి

అమృతాన్ని గ్రోలి
చేస్తున్నది పయనం
నలుమూల నుండి
రాజీవుని పయనం!

పల్లెపల్లె వాడవాడ
పంకరించి పోతున్నది
పట్టణాలు - నగరాలు
పులకరించ పీస్తున్నది!

ప్రతిక్షణం వేగము
పుంజుకొంటు పోతున్నది
దీక్ష - దేశభక్తి
పంచుకొంటు వస్తున్నది!

జాతిలేదు మతంలేదు
జనమంతా ఒకటే
పలుభాషా రాష్ట్రము ఐ
మ(జ)న గాంధీకొకటే;

రాజీవుడె నేడు
దేశానికి దిక్కు-
ప్రతిచోట - ప్రతినోట
వినిపించే వాక్కు-

అధికారం కొరకే
నడచు రాజకీయం
ప్రతిపక్షలేకమయే
కపట నాటకీయం....

తెగి తల యెత్తకుండ
తెక నడచొతున్నది
కాట్లుతెగిన ఒంటెలా
కూడ సమయమొస్తున్నది!


రాజీవుని తెరుగా
అతి నిలుచు వ్యక్తి
లేరిప్పుడు భరతావని
అతడు ప్రజాశక్తి!

DYANORA TV



డయనోర
రిమోట్ కంట్రోల్ సదుపాయంతో రంగుల టి వి
అన్ని మోడల్స్‌లో
పోర్టబుల్ బ్లాక్ & వైట్ టి విలు
స్టాకు సిద్ధంగావుంది. ఈరోజేవచ్చి తీసుకోండి.
ఆథరైజ్‌డ్ డీలర్స్
రామకృష్ణ ఎలక్ట్రానిక్స్
ట్రంకురోడ్డు -::- నెల్లూరు.
ఫోన్ : 3919

వరివిత్తనాలు
ఐ.ఇ.టి. 1444 రాసి
ఐ.ఆర్. 50
కేటిలేని మంచి విత్తనం వున్నవి
యరగాటుపల్లె చంద్రశేఖరరెడ్డి
చెర్లోపాలెం P.O కోవూరు తాలూకా
పోన్: కోవూరు 321 PP



జిల్లా కకావికలైపోయింది!

...ఏ విలయం. ఒక విషాదగాథను మిగిల్చి ఈ జిల్లా [illegible]. ఈ దేశపటంలో నెల్లూరు జిల్లా అనే చిరు చుక్క కంటికి కనబడకుండా [illegible]

అసలే ఈ ప్రకృతి వైపరీత్యం ఈ జిల్లాకే ఎందుకు కలగాలి? పదేపదే ఎందుకు కలగాలి? తగిలేకాలికే ఎందుకు తగలాలి? ఎన్నిసార్లు.... ఎన్నిసార్లు.... ఎన్నిసార్లు ఈ శాపం అనుభవించాలి? ఈ

అంకమ్మలలో ఒక్కవారికి అవస్థేలేదు పూరిగుడిసెకే కదగండ్లబడుచు దాలీ [illegible] పేదవందరోనే ఇది విద్య. వానవచ్చినా, వరదవచ్చినా బరుగు బ్రతుకు దేరొచ్చు ఒంటినిండా గడ్డకన్న

◆◆ పెనుతుఫాను తర్వాత నెల్లూరుజిల్లా రూపం ◆◆

పెట్టుక లేకుండా అన్నంత ప్రమాదం పెంచి కొనప్రాణంతో ఒడ్డున చేరగల్గింది. ఈమాత్రమైనా మిగిల్చినందుకు, అంత టికోనైనా వదిలినందుకు ప్రకృతిమాతకు నమస్కారం.

అరవైగంటలు....ఒక్కొక్క గంట, ఒక్కొక్క గడియ ఒక్కొక్క యుగం! మృత్యుముఖంలో చిక్కపోయింగా ఎం తరి కాలాన్ని గుడుచింది జిల్లా! ప్రకృతి మొండి మాచివృరెంత అన్నదో అర్థ కలో అనహోయిలో మరొకసారి రుజు వయింది. పోరాడనైకి చేయగలదు కాని అయింపలేదు. ప్రాణం దక్కించుకోవా నికే పోరాటం; విజయం ఎప్పుడూ ప్రకృతిదే!

కొనవూపిరితో ఊపిరాడకుండా కోటలుకట్టి [illegible] ఎన్నిసార్లు ఈ ప్రళయాగ్ని జ్వాలలో ఈజిల్లాప్రజలు చిక్కపోయ సమిధలుకావాలి? ఎన్నిసార్లు ఈ ప్రచండ ఝంఝామారుతంలో ఈ జిల్లాజనులు గడ్డిపోచలై ఎగిరిపోవాలి? ఎంతకాలం ఈ శాపం? ఏమి పాపంచేశామని ఈ కోపం? 1977 లో వచ్చింది; 1979 లో వచ్చింది: మళ్ళీ 1982 లో....తిరిగి 1981 లో! ఇంచుమించు ప్రతిరెండేళ్ళ కొకసారి ఈజిల్లామీద-ఈ జిల్లాలోని పేదవిర్భాగ్యజీవులమీద ప్రకృతి పగతీర్చుకొంటూనేవుంది. ఎందుకో తెలీదు! ఏమినేరం చేసినందుకో తెలీదు! బిడ్డలు మేడలకు [illegible]

కోమ గతిలేనివారు గజగజవణికి తొపెగా బిగుసుకుపోయారు. గుడిసెమీద అను ఎగిరిపోతే, కిందపోతవానకు. పెనుగా లికి ప్రాణం నిలుపుకోలేక చెట్టెక్కినవారు వీళ్లారు, చెట్టా బొమ్మపోయాయి; గింజలు నేలపాలయ్యాయి. నిరాశ్రయంగా చిక్క పోయింగా నిలిచారు-పేదలు, కాదు లక్ష లాది పేదలు.

ప్రత్యేకత ఏమిటంటే, అరవైగంటలు నేపు చలిపిడి దరం, విలవిలలాడించ డం, అంతేకాదు; అటు సముద్రం ఇటు నేమీదా - ఏకకాలంలో తుపాను తాండవమాడింది. శ్రీహరికోట వద్ద 14 తేది మధ్యాహ్నం తీరాన్నిదాటు తుందని హెచ్చరిక. కానీ అది వగం

సముద్రంలో, వగం తీరం దాటింది. అటు పోను ఇటురాదు, త్రిశంకుస్వర్గం. అందుల్ల అల్లాడిపోయింది జిల్లా.

ఎకే అరగంటక తీరాన్నిదాటి 180 కి.మీ వేగంతో నేలమీదకి దారితీసి వుంటే, ఇక అంతా శూన్యమైపోయుం డేది, పట్టాను పర్గా అనే తలవటా యింపుతో దాంనే పు గడిచినట్టుంది. తర్వాత బలహీనపడి దెబ్బతిరిగిపోయింద ట్టుంది. రాక్షసప్ర్రకృతయంలోగూడా ఏదో ఒకదశంలో కొంత దయాకవం వుంటుం దేమో!

మూడు కాళరాత్రులు గడిచిపోయాయి. మహాభయంకరంగా, పరమ జుగుప్సా కరంగా! రెండు శావగ్రస్త దుర్దినాలు గతించిపోయాయి. కామాంతురి కబంధ హస్తాలనుంచి విడివడిండా అన్నట్టుంది చూడడి దీనంగావుంది, దారుణంగా వుంది, భయంకరంగావుంది, హృదయ విదారకంగా వుంది. కళాకాంతులులేవు. కన్నీటివరదల కొంతరలుతప్ప! అదు గడుగునా దారి ఐర్యకేరే! జలమయం, జీరూపేజు ఏకమైపోయినట్టుంది దారి లేదు. ఎక్కడికక్కడ తెగిన తీగం

ఆకాశం బోరుమన్నది!

ఆ ఐదురోజుల వర్షపాతంచూస్తే ఆకాశం బోరుమని విలపించిందా అనిపిస్తుంది.

సాధారణంగా నవంబరు నెలలో జిల్లాలో వర్షపాతం 31.36 సెంటీమీటర్లుకాగా, నవంబరులో 11 వతేదీ దాకా 6.78 సెం.మీ, తిరిగి 12 తేది ఉదయంనుంచి 18 తేదిదాకా 54.43 సెం.మీ. వర్షంపడింది.

తేదీలవారిగా వర్షపాతం వివరాలు ఇవి—

1నుండి 11తేదీదాకా; 6.78 సెం.మీ
12తేది; 3.01 సెం.మీ
13తేది; 9.78 సెం.మీ
14తేది; 15.39 సెం.మీ
15తే; 18.57 సెం.మీ
16తేది; 7.66 సెం.మీ
17తేది; 3.10 సెం.మీ

మొత్తం నవంబరు 1తేదీనుంచి 17తేదీదాకా జిల్లాలో వర్షపాతం 6427 మి.మీ అంటే సాధారణ వర్షపాతానికి రెండింతలన్నమాట!

విమానవీధినుండి తుఫాను ప్రాంతాలను వీక్షిస్తే

గుండె చెరువైపోతుంది!

ఆకాశంనుంచి చూస్తే భూమి కావురు మంటున్నదా అన్నట్టుంది! అదిశేషుకు అంటువదగనైరేది కాటువేశాడా అన్నట్టుంది!

కృష్ణాపట్నంనుంచి దుగరాజపట్నం వరకు, పులికాట్ సరస్సునుంచి నాయుడు పేట వరకు వందలాది చదరపుమైళ్ళ దూరం హెలికాప్టర్‌లో పర్యటిస్తుంటే,

> జమీన్‌రైతు విలేఖరి ప్రత్యేక కథనం

ఈ విలేఖరి 20 తేది హెలికాప్టర్‌లో జిల్లాలో తుఫానుబాధిత ప్రాంతాలను 'విహంగవీక్షణం'గా చూశాడు. గుండెలు పిండివేయ్యేదృశ్యాలు కంటబడ్డాయి.

ప్రకృతివగను ఐదికానేల ఒక్క అంగుళం కూడా కన్పించలేదు. ఈ విలేఖరి గగనయానం చేసేసరికి తుఫానువచ్చి వారంగడిచింది. కానీ ఈ ఏడురోజుల

వ్యవధికూడా ఆ శాపగ్రస్త ప్రాంతంలో జీవకళ తేలేకపోయింది.

కృష్ణాపట్నం నుంచి కండ్లేరును ఆనుకొనివుండే పట్టపుపాలెన్నీ తుఫాను తాకిడికి ధ్వంసమైపోయాయి. చాలాచోట్ల సముద్రం చీలుపారిన గుర్తులు స్పష్టంగా కన్పిస్తున్నాయి పూరికొంపలపై సముద్రుని అగ్రహం మరీదారుణంగావుంది.

హెలికాప్టర్ అట్నుంచి పరిసర గ్రామాలకుచూడుకుంటూ కోటపైకేరింది. అక్కడ ఇళ్ళకు జరిగిన నష్టంకంటే, పంటలకు, తోటలకు వాటిల్లిన నష్టం స్పష్టంగా కన్పిస్తుంది. అరటితెట్లయితే తునాతునకలై పడివున్నాయి. వీటిలో పూర్తిగా మునిగిపోయిన పొలాలు ఇప్పుడిప్పుడే తేరుకొంటున్నాయి.

అక్కడ్నుంచి దుగరాజపట్నం, దానిని ఆనుకొనివున్న పట్టపుపాలెలు చూస్తే ఆ మూడురోజుల తుఫాను ముట్టడికి అవి ఎంతగా విలవిలలాడి పోయాయో స్పష్టంగా కన్పిస్తుంది. చాలా పల్లెలు ఇప్పటికీ చుట్టూనీళ్ళతో, ద్వీపాలవలె వున్నాయి. ఒకదానితో ఒకదానికి సంబంధాలులేనట్లు, ఏదో రాక్షసహస్తం శక్తికొద్దీ విసిరేసినట్లు పడివున్నాయి; ఒక్కపూరిపాకనైనా కప్పులేదు, పెంకు టిళ్ళుకూడా. పెంకులు గాలిలో ఆకుం లాగా ఎగిరిపోయినట్లున్నాయి. అక్కడక్కడా ఎత్తుగా నల్లగా కన్పిస్తే రోడ్లు అనుకోవలసిందే; వాటికివడ్డగండ్లులెక్క చేయలేము.

హెలికాప్టరును సముద్రానికి మరీ దగ్గరగా తీసుకొనివెళితే, మోకాటి లోతుపైగా నీటిలో తెప్పలవలె తేలు తున్న గుడిసెలు దర్శనమిచ్చాయి, పేద

—కొనవ 11 వ పేజీలో

మాదిరి వున్నాయి. జనం.... జనం, ఆకలిగొన్న నిరాశ్రయులైన జనం; పొలాలు మునిగి నిర్వాసితులైన జనం;

—కొనవ 8 వ పేజీలో

ముఖ్య గమనిక

HMT
MADINA WATCH Co.,

1977 నుండి HMT వాచ్ ఫ్యాక్టరీవారి అనుమతి పొందిన ఏకైక సంస్థ. అదే మీఅభిమాన

మదీనా వాచ్ కంపెనీ

ALLWYN WATCHES LICENCE SEIKO

ఒకటే! & ఆల్విన్ కంపెనీవారి అనుమతి పొందిన నెల్లూరు – ప్రకాశం జిల్లాలకు అథరైజ్డు డిస్ట్రిబ్యూటర్స్

స్థాపితం :1966 · ఫోన్ : 4345

మదీనా వాచ్ కంపెనీ

ట్రంకురోడ్ – నెల్లూరు

గమనిక ; షాప్ మేనేజ్‌మెంటు మరియు అమ్మకములు చేయగలిగినవారు సంప్రదించండి, జీతము రు. 500/-

జిల్లా గ్రంథాలయ సంస్థ, నెల్లూరు

షార్టు టెండరు నోటీసు

ఈ దిగువ కనుపరచిన పరికరములు నెల్లూరుజిల్లా గ్రంథాలయ సంస్థకు సరఫరా చేయుటకై సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు విలువ 25,000/-

వ.నెం	వస్తువు పేరు	కొలతలు	పరికరముల విలువ	టెండరు డిపాజిట్టు
1)	రీడింగు టేబిల్స్ (రెక్టాంగ్యులర్) టేకుకొయ్యతో (పెల్లంతో) 6 ఆరు కాళ్ళు కల్గినవి	5'-0"x'2-6"x2'-3"	1-8	
2)	పెల్లంతో కుర్చీలు (టేకు కొయ్యవి)	పెల్లం కుర్చీల సైజు	1-5	
3)	పుస్తకముల ర్యాకులు (టేకు కొయ్యవి)	5'-0"x8'-0"x1'-3"	1-5	
4)	గ్లాసు తలుపులు కల్గిన అల్మారాలు	4'x2 1/2'x1'	1-5	రు. 120/-

పై నాలుగు అయిటములకు

పై పరికరములన్నియు రు. 25,000/-ల మొత్తమునకు సరిపడు వస్తువులు మాత్రము కొనబడును. టెండరు ఫారము మరియు షరతులతో సహా టెండరు షెడ్యూలును నెల్లూరు జిల్లాగ్రంథాలయ సంస్థకార్యాలయము నందు రు. 5/-లు చెల్లించి పొందవలయును. కార్యాలయమునుండి టెండరు షెడ్యూలు కొన్నవారియొక్క టెండరు మాత్రమే అంగీకరించబడును

సదరు టెండరు షెడ్యూల్లు తేది 7-12-81 సాయంత్రం 4 గంటలలోగా [illegible] చేయవలెను [illegible] తేది 10-12-81 సాయంత్రము 3-30 గంటలలోగా యీ కార్యాలయమునకు చేరునట్లు పంపవలెను. అదే రోజు సాయంత్రము 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

ఎస్.వి. రామిరెడ్డి
కార్యదర్శి

నెల్లూరు ముచ్చట్లు

విశ్వకర్మకుడు

రాకపోకల రామందాడి

ఈ తుఫాను ప్రభావం అని మన జిల్లాకు ఎక్కువలేదని ప్రచారం. గుర్తింపు వచ్చాయి. ఘనంగా కాకపోయినా, తీవ్రంగానైనా వార్తల్లోకి ఎక్కాము. రాకపోకలు రామందాడి అయ్యాయి. ప్రధాని అంతటివారు రెక్కలుకట్టుకవచ్చి వాలా రంటే, గొప్పగా చెప్పుకోదగినదే కదరిరాగా, ఇక చిల్లరదేవుళ్ళకు కొదవేముంది?

గవర్నర్ శ్రీ శంకర్‌దయాళ్ శర్మ 22 తేది. అక్కడ కావనవల్ల ఏర్పడు తేర్పాటు లేకపోలేదా వెంటనే వతిపమే తంగా బయల్దేరి మధ్యాహ్నానికి నెల్లూరు చేరుకున్నారు. గగనవిధిలో కాసేపువిహరించి తుఫాను వదరిపోయిన జాడలను వీక్షించారు. ఆ తర్వాత పత్రికలతో మాట్లాడుతూ పరిశీలించి తిరిగ్గా వచ్చి చూస్తానన్నారు.

వ్యవసాయమంత్రి శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు 17 తేదీ వచ్చి 18 రాత్రిదాకా తిరిగివెళ్లారు. మళ్లీ వస్తానని కూడా చెప్పివెళ్లారు; కానీ ఇంకేమిచేస్తారులెండి. ఇరిగేషన్ మంత్రి శ్రీ కాటూరి నారాయణస్వామి 18 తేదివచ్చి అ రాత్రే వెళ్లారు.

మరరాము. ఆర్థికమంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి తాపీగా 18 తేదిన మూడునాలుగురోజులు. ఏకటివరకు ముందేగూటికేదుకుంటూ. కుపాన్ తాకిడి ప్రాంతాలకు కలవోగాచేసించి. అసెంబ్లీ రద్దు అనవార్త వెనకోకగానే ఆదరాబాదరా హైదరాబాదుకు ఏగుదెంచారు.

ఆర్థికమంత్రి రాకసందర్భంగా 18 తేది జి. వ. హాల్లో రిలీఫ్ కమిటీ సమావేశం జరిగింది. శాసనసభ్యులు, సమితి రాజాలు, కౌన్సిలర్లు, రాజకీయముఖ్యులు. చాలామంది పెద్దలు ఇర్చారు. వివియ్యం. వది రె. తలు కాకుండా 16 రె. జీ. ల ఇప్పిస్తామని మంత్రి ప్రకటించారు. సహాయక కార్యక్రమాల్లో అనధికారులకు ప్రాముఖ్యం ఇవ్వలేదని కొందరు విమర్శించారు. అందుకు కలెక్టరు కుమారి సుజాతారావుగారు రిలీఫ్ కమిటీని సమావేశపరచి అందర్ని భాగస్వాముల చేయాలని మొదట్నే అనుకొన్నామని; బహుశ దానికి జిల్లామంత్రి ఆర్థికంగా కొట్టి, ఆయన వచ్చేదాకా ఏర్పాటు చేయలేకపోయామని అన్నా, అన్నిస్థాయిల్లో అనధికార సంఘాల నిర్వహణకు సూచనను అంగీకరించారు జిల్లాధికారులు. హైదరాబాదు నుంచి వచ్చిన ఉన్నతాధికారులు, ప్రత్యేకంగా ఆ జిల్లాకు వచ్చిన ఇతర జిల్లాల నుంచి వచ్చిన అధికారులు విపత్తునుంచి కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె హర్షం వెలిబుచ్చింది.

కేంద్ర అధికారుల బృందం 19 తేది విజయవాడ, హైదరాబాదు నుంచి ఈ బృందం దిగబోతూంది; వారికి రాజమర్యాదలు చేయడానికి పన్నాహాలు జరుగుతున్నాయి. 27 తేది ఢిల్లీనుంచి జాతీయస్థాయి విలేకరులుకూడా రాబోతున్నారు.

నాలుగు హెలికాప్టర్లు రాత పెట్టా తిరుగుతున్నాయి. 24 తేదీతో ఆవైభోగం పూర్తికాబోతుంది.

మొత్తానికి ఈ హడావుడి ఎక్కువగానే వుంది.

రైళ్లు, బస్సులు

జి టి, హైదరాబాద్, కృష్ణ, తిరుమల ఎక్స్‌ప్రెస్‌లు గూడూరు - తెనాలి మీదుగా మద్రాసుకు రాకపోకలు సాగిస్తున్నాయి. పాసింజర్లలో కాకినాడ-గూడూరు, గూడూరు-ఒంగోలు పాసింజర్లు మాత్రం నడుస్తున్నాయి. గూడూరు విజయవాడ మధ్య స్పెషల్ ట్రెయిన్ ఒకటి నడుస్తున్నది. అది రోజూ మధ్యాహ్నం 1-50కి నెల్లూరు స్టేషనుకు వస్తుంది.

నెల్లూరు-మద్రాసు, నెల్లూరు - తిరుపతి మధ్య గాని, ఇటు ఒంగోలు, కడప వగైరా రూట్లలో బస్సులన్నీ నడుస్తున్నాయి మళ్లాం బస్సులు నాయుడుపేట వరకు; వాకాడు, దాలిరెడ్డిపాలెం, దుగరాజపట్నం బస్సులు కోటవరకుమాత్రం నడుస్తున్నాయి.

12వ పేజీలోని బొమ్మల వివరం

(1) నెల్లూరులో ప్రధాని రాజీవ్, ముఖ్యమంత్రి రామారావు (2) అరిమేనులో ఎరుకకొండాంపుట్ల (3) బుచ్చికు రోడ్డుకు గండిపెట్టి లేచిన చెరువు (4) దెబ్బతినిపోయిన గూడూరు ఆర్. టి. సి. బస్ స్టేషన్ (5) రైల్వే పత్రంవద్ద ట్రంకు రోడ్డుమీద కూలిన బ్రిడ్జి (6) వెంకటాచలం లెవెల్ క్రాసింగ్ సమీపంలో ట్రంకు రోడ్డుమీద తల్లక్రిందులైన లారీలు (7) మామిడికాల్వ సమీపంలో కూలిన రైల్వే వంతెన; కాల్వలో పడిపోయిన ఇంజన్ (8) కావలిపల్లెవద్ద లోతులోకు నీటిలో నందమూరి నగర్ గిరిజనకాలనీ (9) రైల్వే పత్రంవద్ద ప్రవాహంలో కుర్రలు దుప్పాలైన విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి రంగారావు శవం (10) గూడూరు-వెంకటగిరి మధ్య కట్ట కొట్టుకొనిపోగా వ్రేలాడుతున్న రైల్వే లైను.

మంచి మూడురోజులు తుపాను ప్రాంతాలలో తిరిగి కష్టనష్టాలు చూసివెళ్ళింది.

మా పాత్రికేయసోదరులుకూడా వారాంతం దారిగానే వచ్చిపోతున్నారు. రైల్వేవారు విజయవాడనుంచి ఒక స్పెషల్ ట్రెయిన్లో పాత్రికేయుల్ని తీసుకొచ్చి, తాము చేస్తున్నపని చూపించారు. ట్రెయిన్‌లో వసతిభోగాలంత బాగా అందజేసినట్లున్నారు. మళ్ళీ 24 తేది



22 తేది నెల్లూరులో విమానం దిగగానే గవర్నరు శంకర్‌దయాళ్ శర్మకు తుఫాను బీభత్సాన్ని వివరిస్తున్న కలెక్టరు కుమారి సుజాతారావు. ఎడమవైపు గవర్నరు సతీమణి శ్రీమతి విమలాశర్మ.

పినాకినీ తీరం

మంచి నిర్ణయం

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి లోక్‌సభకు పోటీకేయబోవడంలేదనేది శుభవర్తింది. సంతోషకరమైనవార్త.

జనార్దనరెడ్డి సమర్థ పార్లమెంటు సభ్యుడు. మావదయా అనే అనిర్దయ వైఖరిలో, సంగ్రామోచనలో, దౌలాం దోళక మనస్తత్వంతో వుండినాడు. వ్యక్తిగతంగానే కాక, పత్రికద్వారాకూడా చెప్పాము ఆయన జిల్లాలో వుండడమే మంచిదని, అంటే శాసనసభకు ఎన్నిక కావడమే బాగుంటుందని చెప్పాము. మరో పెద్దనాయకుడొకరుకూడా జనార్దనరెడ్డిగారికి ఇదే సలహా ఇచ్చారట. అసెంబ్లీ రద్దు అనంతరం ఆయన పార్లమెంటు పోటీకి పూనుకోకపోవడమే మంచిదని తేలిపోయింది.

గలి కాంగ్రెస్‌కు అనుకూలంగా వుంటే; అది ఇందిరా ప్రభంజనంగా 1978లో వలె వూపిసారేయవచ్చు: ఓట్ల నిటిని ఎగురకొట్టుకొచ్చి కాంగ్రెస్ చేతిలో పెట్టవచ్చు. అందువల్ల ఈసారి జనార్దనరెడ్డి విజయం ఘనంగానే వుండబోతుంది. ఆయనతోటి కవీనం మరో అరతజా మందైనా కాంగ్రెస్ అభ్యర్థుల గెలవబోతారు. జనార్దనరెడ్డిజాతకం ఈసారి 1978లో వలె వున్నా ఆశ్చర్యం లేదు

కోపం ఎందుకు?

తుపానుతో జిల్లా. ముఖ్యంగా తన ప్రాంతమైన వాకాడు - నాయుడుపేట-సూళ్ళూరుపేట తాలూకాలు గిలగిలతన్నుకొంటు చస్తున్న స్థితిలో వున్నప్పుడు తాను అవతలవున్న ప్రజల మొర నిరాకరించక దొరహాయిగా హైదరాబాదు కూర్చున్నందుకు, కనీసం 16 తేదీ ముఖ్యమంత్రితోటి నెల్లూరుకువచ్చి మూడు నాలుగుగంటలసేపు గెస్ట్‌హౌస్‌లో విశ్రాంతితీసుకోకుండా ప్రక్కనేవున్న తనవియోజకవర్గమైన కోవూరునుకూడా చూడలేకపోయినందుకు పత్రికలు విమర్శించాయి. మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పత్రికలమీద విరుచుకుపడ్డారు. మొదు 'జమీన్‌రైతు' విలేకరి వంకచూచి ఏదో అనబోయారట. తర్వాత ఆంధ్రభూమి విలేకరిమీద అమాంతం పడ్డారు. తుపానుకు జనార్దనరెడ్డి రాజకీయంగా వుపయోగించుకుంటున్నారంటూ ఆంధ్రభూమి వార్త చూచి నిరసించారు. చెప్పదల్చుకున్నట్లుగా వత్తిగా కాని వద్దావన్నారట.

తనలోపాన్ని ఎత్తిచూపినందుకు పత్రికలను అభినందించాల్సిన శ్రీనివాసులురెడ్డి కోపగించడం విచారకరం. జిల్లా నేతలు రాజధానిలో వున్నప్పుడు జిల్లా మంత్రి ఇక్కడ వుండాలా? హైదరాబాదులో ఫైళ్ళు చూసుకుంటూ కూర్చోవాలా? ప్రధాని అంతటివారే వచ్చినప్పుడు కొంపలంటుకుపోయినట్లు 'నేనొచ్చి ఏమిచేసేది' అని శ్రీనివాసులురెడ్డి అనడం విడ్డూరంగా లేదా?

శ్రీనివాసులరెడ్డికి తెలుసో తెలియదో, ఆయన శ్రేయోభిలాషులెవరైనా చెప్పాలో లేదో కాని, ఆయనొక్కరే మంత్రిగా జిల్లా ప్రజలు అనుకోలేకపోతున్నారు. "ఈయనేంమంత్రి" అనే మాట ప్రజల్లో ఒక్కరినోట వినబడుతున్నది. తెలుగుదేశం మంత్రిగానేకాదు, కాంగ్రెస్ మంత్రిగావున్నప్పుడే శ్రీనివాసులురెడ్డి ఈపేరువచ్చింది; ఇప్పుడది ఎక్కువైంది. నమితి అధ్యక్షుడుగా శ్రీనివాసులురెడ్డిని ఎరిగినవారు మంత్రిగా శ్రీనివాసులరెడ్డినిచూస్తే ఆయనేనా అనిపిస్తుంది. నిజం చెప్పాలంటే శ్రీనివాసులరెడ్డి ఒకసారి పోటీచేసి గెలిచారు, రెండవసారి పోటీచేయబోతున్నారు. గూడూరు, వెంకటగిరి, కోవూరు.... ఈసారి దృష్టి పెట్టబోతున్నారు?

—సుం



అడ్రసు మార్పు

మా ఆఫీసు సంతేపేట, పూర్వం జనరల్ స్టోర్సువారి మిద్దెపైకి మార్చబడినది. గమనించ ప్రార్థన.

మాదిరాజు నాగేశ్వరరావు
B. Com., F. C. A.,
చార్టర్డు అకౌంటెంట్ – నెల్లూరు
Phone : 3579

విషాద దృశ్యాలు, హృదయవిదారక గాథలు

(మొదటిపేజీ తరువాయి)

ఇ. జక్సింగ్

విద్యార్థి సాహసం

నాయుడుపేట ఇంజనీరింగ్ కాలేజీనుండి విద్యార్థులు అర్ధరాత్రి ఇంజనీరింగ్ కాలేజీ నుండి హాస్టల్‌కు వస్తుండగా తుఫాను వచ్చింది. ఆ గాలి వానలో వారంతా ఎక్కడికి వెళ్ళాలో తెలియక గంటల తరబడి ఒకరినొకరు పట్టుకొని నిలబడ్డారు. అంత ప్రమాదంలో కూడా వారు సాహసం చేశారు. మనసు గాఢంగా ఉండే ఒక విద్యార్థి వరదలో కొట్టుకుపోయాడు.

మలేషియా నుంచి...

మలేషియా నుంచి ఆ మధ్య వచ్చిన ఒక కుటుంబం కారులో వస్తుండగా తుఫానుకు చిక్కుకొని ఎంతో ఇబ్బందిపడ్డారు. అందులో ఎవరూ ప్రాణాలు కోల్పోలేదు. వారిని రెండు రోజుల తర్వాత గుర్తించారు.

అంతుతెలియని బెస్తవారు

సముద్రతీరాన ఉన్న బెస్తవారు 11 తేదీ ఉదయం చేపలవేటకు వెళ్ళారు. వారు ఏమైపోయిందీ ఇంతవరకు తెలియదు.

చెట్టుమీద మూడురోజులు!

కొండాపురంలో వెంకట్రామయ్య అనే 60 ఏళ్ళ వృద్ధుడు మూడురోజులు చెట్టుమీద గడిపి ప్రాణంతో బయటపడ్డాడు. వృద్ధుడికి ఆకలి దప్పికలతో అతడు ఒక గడ్డివాముమీద ఎక్కాడట. దానిమీద రెండురోజులు

ప్రాణాలు దక్కించుకొని గడిపాడు. ఆ తర్వాత ఎక్కడ నీరు తగ్గుతుందా అని చూస్తూ ఒక చెట్టు ఎక్కి అక్కడే వున్నాడు. అతడు ఒక చిన్న కర్ర గడిపాడట. అట్లా దాదాపు 60 గంటలు గడిపాడు.

పోయాయికూడా. ఒక బూరిపు ఇన్ను కూడా వెళ్లవలో చిక్కుకొన్నది. అందులోని ప్రయాణికులు కష్టాలు పడుతూ ఒక లారీ సహాయంతో రక్షించి రామమూర్తం ప్రభుత్వాసుపత్రిలో కలిపిపోయారు.



16 తేదీ నెల్లూరులో ప్రధాని రాజీవ్ - ముఖ్యమంత్రి ఎన్టీ ఆర్- మధ్యలో జనార్దనరెడ్డి

వరద తగ్గినతర్వాత ఈ శవం కొట్టుకువచ్చింది. గట్టి ప్రాణం.

ఎందర్నో రక్షించాడు- అతనుమాత్రం పోయాడు!

ఇరోజ ప్రమాదవశాత్తు మామిడి కాల్వ ఉధృతం కావడంతో ఎక్కడి లారీలు వగైరా వాహనాలు అక్కడ చిక్కుకుపోయాయి; కొన్ని కొట్టుకు

తపనలారీలోని మోటారుతో ముంచుతున్న లారీలకు వించికట్టి దానిద్వారా లారీ డ్రైవర్లను గట్టు చేర్చాడట. తర్వాత టూరిస్టు బస్సు అవతలి కూడా చేరవేయ దానికి ప్రయత్నించాడట. ఈదుకుంటూ పోయి టూరిస్టు బస్సు చేరుకొని, దానికి మోకుకట్టి, అందులోని జనాన్ని గట్టుకు చేర్చాడట. తర్వాత మరొక లారీవద్దకు వెళ్ళబోవడంలో మోకు పట్టుతప్పి, వాగులో పడిపోయాడట. అట్లా సమాప్తమైంది ఆ సాహసవీరుని గాథ.

తుఫాను పెట్టరే ప్రాణంతీసింది

ఈ విపత్తులో తుఫాను పెట్టర్లు బాగా ఉపకరించాయి; వేలాది పేదజనం ఆ షెల్టర్లలో తలదాచుకొని ప్రాణాలు కాపాడుకొన్నారు.

కానీ శ్రీనివాసపురంలో తుఫాను షెల్టరే ముగ్గురిపాలిట మృత్యువయింది. ఒకగోడ కూలిందట; అందులో ముగ్గురు చనిపోయారు.

—ఇటువంటి హృదయవిదారక గాథలు ఇంకా ఎన్నో. ఊరూరికీ తిరిగి విచారించగలిగితే, అవి ఒక గ్రంథమే అవుతాయి.

నష్టాల్లో 87 మంది

ఏడుగుల్లో ఎన్నిశవాలు విచారించబోతే ఎక్కడ మునుగుతామో ఎక్కడ తేలుతామో అర్థంకావడంలేదు. ఈ రూరూ

తిరగవచ్చే ఉపినగాలు పూర్తిగాఅంద; తిరిగివా కచ్చితమైన అంచనా వేయటానికి సమ్మకమూ లేదు. ఇప్పటికి మేం ఇలా తిరిగివెంటనే తెలిసింది ఇది—

పులికాల్వ - రొయ్యలకాల్వల మధ్య వున్న వాకాడు వద్ద మొత్తం 200 జనాభాగల గ్రామం ఇప్పుడు మిగిలివున్నది 113 మంది అంటున్నారు. అంటే 87 మంది వెల్లువపాలై పోయారన్నమాట.

వాకాడులో ఏ గ్రామం, గోల్లపాలెం ఇద్దరు; ఉన్నమాంచిరికలో ఒక్కరు. మోమిడిలో ఒక హరిజన స్త్రీ చనిపోయినట్లు తెలుస్తోంది

మరికొన్ని గాథలు

మల్లాం, వాకాడు వగైరా ప్రాంతాల్లో తిరిగివచ్చిన మా నాయుడుపేట విలేకరి కథనం.

చిట్టమూరుచెరువు తెగి ఊరు ఏడడుగుల నీటిలో మునిగిపోయిందట; ఇద్దరు ఆడవాళ్ళు చనిపోయారట, మరొక రెండు శవాలు- దిక్కులేని శవాలు-చిట్టమూరుకు కొట్టుకొనివస్తే గ్రామస్థులు దహనం చేశారట.

నో ఆవమ్మురం అగ్రహారం చెరువు మల్లాంరోడ్డును కోసుకొని, కాలువమీద పడడంతో ఇళ్ళన్నీ జలగర్భంలో కలిసిపోయాయి; ఇద్దరు చనిపోయారు.

మూలతడివను ఉప్పునీరు ముంచెత్తింది; ఇద్దరుమునసివాళ్ళు చనిపోయారు; ఇళ్ళన్నీ కూలిపోయాయి. పెద్దనాసిపల్లెలో ఏడుగురు యానాదులు చనిపోయారని తెలిసింది. వల్లంపర్తిలో ఎక్కువలు రాళ్ళు పేర్చినట్టు పడివున్నాయట. నార్త్‌వత్తూరులో ఇద్దరు; గోల్లలపట్టులో ఒకరు; శ్రీకారిమేటిలో ఒకరు; పింగపెత్తావద్ద చవటపాలెంత్రికగలో ముగ్గురు హరిజనులు; కోగిలిలో తుఫానులో ముగ్గురు. ఆతర్వాత ఇద్దరు చనిపోయారు. కోగిలి కలుజుకింద కాపురమున్న యానాదుల్లో ఎనిమిదిమంది వెల్లువలో కొట్టుకపోయినట్లు చెబుతున్నారు. వేమగుంటపాలెంలో భార్యాభర్త మరణించారు. ఇతూరులో పెద్దచెరువుకిందవున్న ఇండ్లలో ఇద్దరు పురుషులు, నల్గురు స్త్రీలు; తంబుగారిపాలెంలో ఇద్దరు ఆడవాళ్ళు, ఆరూరు అరుంధతివాడలో ఒకస్త్రీ చనిపోయారు.

సూళ్ళూరుపేటతాలూకా అనెగొట్టంలో 36 మంది గిరిజనులు చనిపోయారట. పూలతోటలో ఒక హరిజనుడు, కట్టువపల్లెలో ఒక హరిజనబాలిక మరణించారని తెలిసింది

ఈ ప్రాంతాలలో రోడ్లు- అవిరోడ్లుగా లేవు. వాకాడు, కోట చిల్లరోడ్డుమధ్య 46 గండ్లు పడ్డాయట. అంటే అడుగడుగుకు గండి ఉంటుందేమో। మల్లాంరోడ్డు నాలుగు కిలో మీటర్లు పశకళ్ళకూడా వీలులేకుండా పాడైపోయింది.

గూడూరు సూళ్ళూరుపేట మధ్యరోడ్లు పరమ అధ్వాన్నంగా వుంది, రోడ్లు అనదు అనవాలుపట్టనావిలే వీల్లేనట్లు తయారయ్యాయి. ఇక అవి ఎప్పటికి బాగవుతాయో, ఎప్పటికిరాకపోకలు జరుగుతాయో।

FOR SALE

DIESEL JEEP – Model – 1977 December

91 inches Wheel Base, No. A. D. M. 2880.

4 Wheel Drive, Vehicle is at Dargamitta, Club Site, Nellore.

Contact Phone No. 5678 or 5656



NICTV

NIC is national

Select & Pick your TV from Ready Stock

Exclusive Dealer

Bhavani Electronics

Specialists in TV & Video Service

15/160 Brindavanam, NELLORE

Phone : 5014



రుచి! శుభ్రత!! మా ప్రత్యేకత!!!

హోటల్ డీలక్స్

(బ్రాహ్మణ భోజనశాల)

అత్తితోట అగ్రహారం, ట్రంక్‌రోడ్-నెల్లూరు

కన్సెషన్ రేట్లతో నెలసరి టిక్కెట్లు ఇవ్వబడును. అయ్యప్ప భక్తులకు ప్రత్యేకం, ప్రభుత్వోద్యోగులకు, 8 గంటలకు భోజన వసతి కలదు.

డాక్టర్‌గారు డిసెంబర్ 1 తేది వస్తారు

లండన్‌లో, అమెరికాలో

ట్రైనింగ్‌పొంది, మద్రాసులోనున్న ప్రముఖ

దంతవైద్య నిపుణుడు

డా॥ వెంకటేశన్, M.D.S.

ORTHO DONTIST

ఎత్తుపళ్ళను సరిచేయుటలో, శాశ్వతక్లిప్పులువేయుటలో ప్రముఖులైన వీరిని కలుసుకోదలచినవారు

ప్రతినెల

మూడవ ఆదివారం

ఈ చిరునామాలో కలవవచ్చును.

డా॥ హరిశ్చంద్రారెడ్డి B.D.S

దంత వైద్యశాల

రామచంద్రారెడ్డి ఆసుపత్రి ప్రక్కన

నెల్లూరు. ఫోన్ : 5060

దూరప్రయాసములకులోనుకాకుండ నెల్లూరులోనే ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని పొందండి.

టెండరు ప్రకటన

శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ నిలయ సంఘం, శిఖరంవారివీధి చిన్నబజారు, నెల్లూరు.

ఈ క్రింద సూచించిన పనికి రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు సెక్రటరి శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ నిలయ సంఘం వారిచే కోరబడుచున్నవి. క్లాస్ 4 లేక ఆపై క్లాసుతో రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్లు మాత్రమే టెండరు దాఖలు చేయుటకు అర్హులు. సదరు టెండరు షెడ్యూల్లు 26-11-84 నుండి 29-11-84 వరకు శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ నిలయ సంఘము కార్యాలయములో రు.30/- చెల్లించిపొందవచ్చును. సీల్డు టెండర్లు 10-12-84 తేదిన సాయంత్రం మూడు గంటల వరకు కళ్యాణ సంఘము కార్యాలయములో స్వీకరించబడును. అదేరోజుసాయంత్రం 4 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో నెల్లూరు ఎండోమెంట్సు డిపార్టుమెంటు సహాయ కమీషనరువారి కార్యాలయములో తెరవబడును.

పనిపేరు : కళ్యాణ మంటపము.

ఎస్టిమేటు : 1,38,000/-

B M D : రు. 2100/-

పని పూర్తి చేయవలసిన కాలము 6 మాసములు-

డిపాజిట్టు 2100/- చెల్లించిన రశీదు టెండరుకు జతపరచవలెను. లేనిచో టెండరు తిరస్కరించబడును-

ఏ టెండరునైన ఎటువంటి కారణము తెలుపకనే నమ్మతించు లేక తిరస్కరించు అధికారము యాజమాన్యమువారు పొందియున్నారు.

—వాకాటి కన్నయ్య, సెక్రెటరి.

కొల్లు బ్రెడ్‌మాడ

కట్టప్రాయమునకు వచ్చిన మంచి కొల్లు బ్రెడ్‌మాడలు అమ్మబడును.

వివరాలకు: వి. శేషయ్య

L.I.C. ఏజెంటు: పవర్‌హౌసులో, మైపాడురోడ్డు, 4వ మైలు,

పవర్ కంపెనీ ఎదురుగా, నెల్లూరు

పెనుతుపాను తర్వాత నెల్లూరు జిల్లా

(6 వ పేజీ కొరవ)

ఎంతో ప్రయత్నించి ఒక్కొక్కరైన ఇరుగు పొరుగువారి సహాయంతో, ప్రయత్నాలు ఆగిపోయినవారిని, దారిన పోయే వారిని పిలుచుకొని ఇళ్ళు చక్కదిద్దుకొన్నారు. ప్రజాజీవితమే కకావికలై పోయింది. ఈ పరిస్థితిలోంచి తిరిగి కోలుకోడానికి ఎంతకాలంపడుతుందో, ఎంతకాలానికి వ్యాప్తిగా కోలుకోవడమన్నది అసలు జరిగేపనేనా అన్నది కూడా ఎవరికీ తోచడం లేదు. ఎవరిని కదిపినా ఇంతదాకా గతిలేని దుస్థితి ఎన్నడూ చూడలేదనే అంటున్నారు. ఎంత కాలమీ పరిస్థితి కొనసాగుతుందో, ఇంతదాకా వచ్చిన పరిస్థితి ఇంకా ఎంత దూరం పోతుందో అని ఎవరికీ తోచడం లేదు. ఇంకా ఎన్ని రోజులు ఇలా గడపాలో అని ప్రతి ఒక్కరూ ఆలోచిస్తున్నారు. ఇప్పటికి ఇంకా కొన్ని గ్రామాలకు రాకపోకలు పూర్తిగా మొదలు కాలేదు. ఉదాహరణకు-ఇది వట్టి గాలివాన, ప్రళయం గర్జన:

మూలపేట, వాయుతుపేట, వాకాడు కాదాకాల్లో అసలు గ్రామాలు ఉనికే మాయమైపోయినట్టు ఇళ్ళు పడిపోయాయి. ఈమాట కాదు కాదు ఒక్కొక్కరు ఒక్కొక్క కన్నీటి మడుగుమూటకొట్టుకొని ఎప్పుడో ప్రాణాలు విగతజీవులుగా అయినవాళ్ళు ఎవరున్నారో అని వెతుకుతున్నారు.ముఖ్యంగా వీటి తీరగ్రామాలు. అవి శోకవస్త్ర తీరగ్రామాలయ్యాయి.

ఈనాటికి ఇంకా కొన్నిగ్రామాలు ఎవరివెళ్ళలేదు. రోడ్లు తెగిపోవడంతో ఎక్కడివక్కడ లంకలై పోయాయి. నెల్లూరుతో గూడూరుతో సంబంధంలేదు; గూడూరుతో వాయుతుపేటతో సూళ్ళూరుపేటతో సంబంధం లేదు. నెల్లూరు గూడూరు మధ్య మనుషులు వెళ్ళలేరు. గూడూరు వైపునుంచి ఇటువైపు రోడ్డుతెగిపోయింది. గూడూరు, వాయుతుపేటలమధ్య మామిడికాల్వ పొంగింది; రైలుకూ వీలులేదు. వాయుతుపేట సూళ్ళూరుపేటల మధ్య రోడ్డుకు గండ్లు పడ్డాయి. కాకపోతే ఇది పొంగిపొర్లాయి. చిన్నచిన్న కాల్వలన్నీ పొంగి పొర్లాయి. రెవెన్యూలు ఎన్ని తెగాయన్నది కాదు; ఎన్ని తెగలేదన్నది లెక్క. వ్యర్థమని పొంగడంతో వాకాడు ప్రపంచంతో సంబంధమే తెగిపోయింది. అంతెందుకు, జిల్లాలంతా చిన్నచిన్న ద్వీపాలుగా మారిపోయింది. ఏ గ్రామానికా గ్రామం ఒకద్వీపం అయిపోయింది.

ఎన్నిప్రాణాలు తీసిందీ ఇంకదాకా తేలలేదు, దేవ్రవాలంతా గుప్పిట్లో పెట్టుకొని ప్రాణాలరచేతిలో పెట్టుకొని పారిపోయారు. మత్స్యకారులు 15 అన్నారు; మరుగండ్లకు 21 అన్నాడు; అది ఇంకాంతైతే ఉపాధికోసం వెళ్ళిపోయినవాళ్ళకి తెలిసిపోతుంది, 21 కేవి మత్స్యకారులకి 827 అన్నారు, ఇంకా కనబడి ఎదురు చూస్తూనేవున్నాయట. మా వాయుతుపేట వరకైతే చెప్తున్నాడు. మల్లంరోడ్డులో ఒక వెయ్యిమందిని లెక్కిస్తే వాంగ్మూలాలు అయిదువేలుదాటవు. వాయుతుపేట, సూళ్ళూరుపేట, వాకాడు కాదాకాల్లో మృతుల సంఖ్య ఎక్కడ తేల్తుందన్నది ఊహకే అందడంలేదు.

ముంపుకాగ్రత్తతో ముద్రించిన ప్రాణాలనుంచి బతికిన తరలించారు. ఇప్పటికి అందిన ప్రభుత్వసమాచారాన్నిబట్టి మొత్తం 77,186 మంది పునరధిక ప్రాంతాలకు చేరవేశారట. అంటువ్యాధులు ప్రబలకుండా కోట్లాది రూపాయల మందులు వారి వెంట్యా తగ్గింది. ఇవేవీ కాగ్గేవి కూడుతుందన్నవో, బెల్లు కూడుతుందన్నవో, చలికి తట్టుకోలేకనో, మనోధైర్యంచేతనో చలిని చిరుంచ్య ఎక్కువగా ఉంది. అందరూ చిక్కిపోయిన్నట్లే వేద పాడారు.

ఎలావున్నవేళ. ఎంతనష్టం రావడం లేదు. 11886 ఇళ్ళు అధికారులెక్కల్లోనున్నాయి కాని, అధిగుద్దిలెక్క. వాస్తవంగా లెక్కతీస్తే ఇంకా ఎక్కువలు పిల్లి వేటాయి. కళ్ళపాలూడా అంతే, 298పోయాయట్లున్నాయి. కాని ఇంకా ఎక్కువే వుండవచ్చు.

23888ఇళ్ళు పూర్తిగా కూలిపోయాయి; 10456ఇళ్ళు కొద్దిగా దెబ్బతిన్నాయని అధికారుల అంచనా. సుమారు డాంకొలెక్క వెయ్యున్నారు. 4880 గుడిశెలు ఉన్నట్టుపోగా, 8888 గుడిశెలు 'పాక్షికంగా' దెబ్బతిన్నాయట. గుడిశెలు 'పాక్షికంగా' దెబ్బతినడమంటే ఏమిటో; పూర్తిగాదెబ్బతిని నెలకొల్పాల్సిన కాగుండని కాదోలు.

మొత్తం 728 తెగినాయని వాటిలో పి. రద్దు, డి. పి 280, పంచాయతీఖాతాకు చెందినవి 628 అని లెక్కతేల్చారు. స్కూలు భవనాలు ఎగ్గొట్టాయి 464 కూలిపోయాయట; 1121 రోడ్లు దెబ్బతిన్నాయట, రెండుంకిలా 15 వేల ఎకరాలలో పంట నష్టమైందట, 40 పొగాకు బ్యారెన్లు కూలిపోయాయి.

ఇవన్నీ పూర్తయిన లెక్కలుకావు, వివరాలు ఇంకా అందుతూనేవుండి; అంకెలింకా పెరుగుతూనేవున్నాయి. ఇవి ఎంతదాకా పోగి ఎక్కడ అంత మవుతాయో అదేవిధికే తెలియాలి.

తుపాన్లకు అలవాటుపడినవాళ్ళమే. అయి యింత వినాశం యిదివరకెప్పుడూ జరగలేదు. ప్రాణనష్టం, ఆస్తినష్టం-అన్ని విధాలా, వేదవాడిబతుకు బుగ్గిపాలవుతుంది, జిల్లా ఆర్థికవ్యవస్థే ఎన్నాళ్ళన్నపై లోతుంది. వేదవారికి తక్షణసహాయంగా విరాళం యిస్తున్నారు; కాని ఇకవి బతుకుమీద వరిన గాయాన్ని అవి ఎంతవరకు మాన్పగలవు? వ్యవస్థలో యివ రైతు వున్నాడు అతనికేమి సహాయం అందజేస్తే తుదుపరకగలడు, లో లోన యివ శక్తి కూడగట్టుకోగలడు; వల్లకాటి అద్వాన్నకంలోవుంది జిల్లా. దీనుండి బయటవడేది ఎవ్వరికో?

o o o

కాస్త తెరిపిన్నిండోలేదో నుంచి తుపాన్ మొదలయింది. ఇది మాత్రలు, అధికారులు, వ్యక్తిగతశేకరుల వల్లకాకిరి. దానుండాదేవనుకోండి. ప్రధాన మంత్రి మొదలు కావలసినవాళ్ళందరూ-రోజూ దిగుతూనేవున్నాడు. హెలికాప్టర్లు తెప్పించాడు. ఒకటికి రాదగు. అని ఆకాశంలో రొదచేస్తూ తిరగుతున్నాయి, అన్నంపొట్లాలు ఆకాశంనుంచి జిగ జార్పడానికి తెప్పించాడు, కాని మొకటి రెండుతోళాయి పీకలేకపోవట; మద్రాసు నుంచి హెలికాప్టర్లు ఉరుల్లేకి సూళ్ళూరు పేట ప్రాంతాల్లో తిరుగుతోయాయట, 19వేకినుంచినాడుగు హెలికాప్టర్లు రామం రాడిగా తిరుగుతున్నాయి; అ ఒక్కరోజునే వచ్చిన్నండు టన్నుల ఆహారపదార్థాలు పంచిపెట్టాయట.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ వచ్చి వ్యయంగా తుపానువిధ్వంసాన్ని చూసిపోవడంవల్ల సహాయ కార్యక్రమాలకు మంచి ఊపు వచ్చినట్లుంది. ధైర్యం వచ్చింది. ఇవ్వాళ్ళ రేపు ఇంకా కొంతమంది ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు వచ్చిపోతారు. ఇంతకంటే ఎక్కువ ఏమీ ఆశించలేం. ఇంతకంటే ఎక్కువ ఏమీ ఆశించలేం. ఇంతకంటే ఎక్కువ ఏమీ ఆశించలేం.

శివారెడ్డి పద్యాలు

కవికోకిల దువ్వూరు రామిరెడ్డి

కవికోకిల వి కవితలు
నవకవనవిరితావులు, నవ్యవనీతలాలు,
అవి మల్లెపూదండలు,
యువతతముకు పాత్యపుస్తకావళులు!

చాంకాంమైంది దవిజాతి వీ పాత
కాల, వనితమతివదివి ప్రాన
మరపూరాల యింతవరకు...
వలుకరిసవచ్చి ప్రతిదినమ్ము

నీ నారాయణ రెడ్డి,
తేనెమరపించు నీకు తెలుగుపలుకు నే
నానాడెజూచ, శ్రోతల
ఆనందరసాబ్ధి పోంగాడిందాపే!

అరిసేరినావు ఆంధ్రసాహిత్యంలో,
రాశిపోసినావు రచనలెన్నో
కూర్చిపేర్చి పుష్పుక్రొత్త వీ గోకల్ల
ఎత్తుగజాల కైపు మత్తుగుండు!

ముదుకొన్న కాలమోపి సాహిత్యంలో
న్యాయవాది వి వి వన్నదిగితె
కాం పద్దినాడు కవికోకిలనుగూర్చి
శేషబుద్ధిగాల వెళ్ళరిస్తె!

గాలికసురు

ఏమి బావుకోము ఎందుగ్గవత్తుంది
తరవ తడవ వరవ తప్పకుండా!

కడుపుమంట

ఎన్టీరామారావు అంటాడు ఏతేడా
కేంద్రమునుగురించి, కేరెనాలు
కడుపుమంటకొద్ది కక్కుర్తిపడుతాయి
పెనుసూరాడుతాయి పెద్దకంలె!

ఎప్పుడుజేసిన పుణ్యామో
యిప్పుడుగద్దెక్కితీవి. యీర్ష్య అసూయా
మ్మిన గొప్పవ్రమాదము
పెప్పా తలనెఱిగోజ్జి చెప్పోమంచో!

ఇంకదంతతేపి ఏదేకొతెగరా
వక్రిల్లావేవి పాడుదెయుకు
పూకపూర వ్రజంటట్లు దీంతోవావి
మోసకోడి వ్రజలు మురుపుటాల!

కడుపుపుల్పుగించి తక్కిపాశేకాను,
వదకబోతుకవిని వాగితాము,
హైకమాండుఅంచె అవేషకానుంచె
చేతుగాడు బయటజెప్పరాదు!

సంక్రాంతి

నవంబరు 28 తేది నుండి డిశంబరు 22 తేది వరకు మార్గశిరమాసము,

19.11.84 తేది ఉదయం 8.42 గంటలకు ఆనూరాధకార్తె ప్రవేశం.

డిశంబరు 2, 7 తేదులలో వివాహ ముంజ మరియు గృహారంభ ఉపకార్య ముంజ చేయవచ్చును.

నవంబరు తిథులు

24 శని విదియ రా 1-86 గం. వ.
26 ఆది తదియ రా 12-28 గం. వ.
28 సోమ చవితి రా 11-54 గం. వ.
27 మంగళ పంచమి రా 11-55 గం.
28 బుధ షష్ఠి రా 12-33 గం. వ.
29 గురు సప్తమి రా 1.40 గం. వ.
30 శుక్ర అష్టమి రా 2-36 గం. వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరరావు

రైతులోకం

(4 వ పేజీ కొరవ)

రూపాయలు వసూలుంటి. అంత పెద్ద మొత్తాన్ని రైతు భరించగలడా? అప్పు ఇచ్చినా తీర్చుకోగలడా? ఆ దుమి తిరుగా సాగుకు అనువయ్యే వరకు అత చేమిలినిలి? పెంటాయచెట్లు రైతు ఇ మంచి ఆదాయం. ఒకచెట్టు కనీసం వందరూపాయలు ఆదాయం ఇస్తుంది. అవి దెబ్బతిని రోయాయి. వక వేల చాపులు వేలసంఖ్యలో వుంటాయి, ఈ నష్టం రైతు కోలుకోలగిందా? వకవేరే కాదు, గొర్రెలు బొద్దెలు, మేకలంటి జీవాలు ఎన్నపేచచ్చాయో లెక్కేలేదు. ఇవి ముఖ్యంగా బలహీనవర్గాలవారికి చెందివుంటాయి. వీటినష్టం మామూలు మనిషి ఊహించలేనంతది. కంటికి కనపడని, అంచనాకు అందని గుండె నీరయ్యే నష్టాలు ఇంకెన్నో వుంటాయి.

ఈ అన్నినష్టాలను కలిసి వ్యవసాయ రంగానికి కలిగిననష్టం అధికారులంచనా ఎన్నికోట్లో తెలియదుకాని; అవి ఎన్నికోట్లయినా రైతు కంటినీరు తుడిచేవారెవరు? నష్టాన్ని తీర్చేవారెవరు?

కర్ణా ఏజెన్సీస్
H.O. 14/1027 మూలపేట, S.O. 24/366 వాకాడు
(ప్రక్క 343 A జాతీయరహదారిపక్క ఎదురు) నెల్లూరు ఫోన్ 4341
షాప్: కోరమాండల్ సిమెంట్
విక్రయానికి పటిష్టానికి సాటిలేనిది

పార్లమెంట్ ఎన్నికలపై సినీ జీవుల ఉబలాటం!

పార్లమెంటు ఎన్నికలు ప్రకటించే సరికి సినిమావాళ్ళకు కూడా ఉత్సాహం వచ్చింది. టికెట్ దొరకాల్సిందేనని ఈ చిత్రరంగంలో రాణిస్తూ పేరున్న ప్రతినటుడూ పార్లమెంటులో కాలోపెట్టి అందాలనుకుంటారు. ఐతే మనోయోగంగా గెలవగల్గిన అవకాశాలుంటాలి. మొన్న మొన్నటిదాకా ఎన్.టి.రామారావుగారి పార్టీ టికెట్టయితే గెలుపు ఖాయమనే మాట వినవస్తుండేది. ఇప్పుడు ఆ గాలి వీచటం లేదట, ఇందిరాగాంధీ మరణంతో ఆ గాలి వీస్తుందట. అందువల్ల హస్తం టికెట్టయితే ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌లో బెర్త్ లభ్యం అనే నమ్మకం అంకురించింది,

సినిమావాళ్ళలోనూ పైరవీ. ఐతే ఈ విషయం టికెట్లు జారీచేసేవారికి మాత్రం తెలియదా? వాళ్ళుమాత్రం అడిగినవాళ్ళ కందరికీ టికెట్లిచ్చేస్తారా? గాలి వాటంగా వెంపర్లాడితే, తమకు అయినవాళ్లను

సినిమా

ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ ఎక్కించాలని వాళ్ళు అనుకోటారు. సహజంగా.

సినిమావాళ్ళు రాజకీయవాళ్లకి కావల్సి వస్తుంటారు అదెప్పుడంటే, రాజకీయ గ్లామర్ పనిచేయక మొద్దుబారిపోయి నప్పుడు, అందులో సినిమాగ్లామర్ కలగలిపి ఇచ్చి పరిక్కబెట్టుకోవాలనుకున్నప్పుడు సినిమానటులు కావల్సివస్తారు. రాజకీయంవాళ్ళు చెల్లనినాణెలైపోతే, వాళ్ళ అప్పుడు సినిమావాళ్ళగతి అవసరమన్నారు సినిమా గ్లామర్ తో రాజకీయాధికారం చేజిక్కించుకోవాలన్నది వారి రావ త్రయం, మన రాజకీయరంగంలో ఇది మంతపార్యంఅని పదే పదే రుజువైంది. కొంతమంది మద్రాసులో డి ఎం కె అధికారానికిరాగల్గిందంటే, అందుకు సినిమా గ్లామరూ కారణమే. ఇప్పుడు ఆంధ్రలో, ఎన్.టి.ఆర్. అధికారానికి వచ్చారంటే అదీ సినిమా గ్లామరేకదా.

అంతెందుకు, 1967 పార్లమెంటు ఎన్నికల్లో జగ్గయ్య ఎంపీకాలాయించి

—కొరవ 11వ పేజీలో

కథ నిస్సారం కథనం నిస్తేజం

పల్నాటి పులి

పేరు పసందుగావుంది, హృదయాన్ని తాకేది గాను వుంది. పేరు వినగానే యిదేదో పల్నాటి సీమకు చెందిన వీరగాథఅనో, లేదా అదే కోవకుచెందిన విప్లవ కథా వాహిని అనో అనుకోవచ్చు. కాని చిత్రాలకు ఆకర్షణీయమైన పేర్లుపెట్టి పేర్లకు కథకు ఎలాంటి సంబంధమూ లేకుండా చిత్రాల నిర్మాణం జరుగుతూ వున్నప్పుడు అలాంటి భావన కలగటం పొరపాటే అవుతుంది.

ఇటీవలి కాలంలో ఒకే కోవలో మూసపోసినట్లుగా తయారవుతున్న చిత్రాల్లాగే క్రైము, స్మగ్లింగు, స్టంటు, సైడ్ డాన్సులను మూసమట్టిగా మూసలో పోసి తయారుచేసిన మామూలు చిత్రమిది. అందుకే పేరుగొప్ప వూరు దిబ్బ అన్న సామెత యీ చిత్రానికి సరిగ్గా సరిపోతుంది.

కైలాసం (జగ్గయ్య) న్యాయవాది. అతను తన బావ భూపతి (సత్యనారాయణ) సహకారంతో స్మగ్లింగు, బ్యాంకి దోపిడిలాంటి పాపకార్యాలు చేస్తుంటాడు. చదువుకున్న రిక్షావాలా రాజా(బాలకృష్ణ) వీరి ఆటలకు అడ్డుపడుతుంటాడు. రాజా, కైలాసం చేతిలో మోసపోయిన శారద (ప్రమీల) కుమారుడు. రాజా జన్మ వృత్తాంతం రహస్యంగా వుంచబడు తుంది, శారద స్నేహితురాలు పార్వతి వద్ద రాజా పెరుగుతాడు.

భూపతికూతురు రాణి (భానుప్రియ) రాజాను ప్రేమిస్తుంది, తన జన్మరహస్యం తెలుసుకున్న రాజా, రాణి సహకారంతో కైలాసం తనతల్లిని స్వీకరించేట్టుచేస్తాడు, రాజా, రాణి ఒకటవుతారు.

కోడెట్టి లక్ష్మణరావు కథ ఎంత విస్సా

గ్రిద్దలూరు
గోపాలరావు

రంగాపుంతో దర్శకుడు రాజసేకర్ ప్రసాద్ కథను నడిపిన విధానం అంత విస్తృతంగావుంది ఏ ఒక్క సన్నివేశంలోనూ నటుత్వం కనిపించదు. కైలాసము, భూపతి కూడబలుక్కొని చేసే పెద్ద కార్యాల్లోగాని, బ్యాంకి దోపిడిలోగాని, కైలాసం దుష్టచర్యలను రాజా ఎదిరించిన విధానంలోగాని, భూపతి, శారదను ఆమె పసిబిడ్డను అంతమొందించాలని చేసిన ప్రయత్నంలోగాని ఎక్కడా వాస్తవికత

—కొరవ 11వ పేజీలో

కాంచనగంగ బాగుంది: కారణం?

ఒకనాడు "ఏ" అంటే ఏకరీ అని పించుకొని, అభ్యుదయ దర్శకుడుగా పేరుతెచ్చుకొన్న వి. మధుసూదనరావు ఎందుకు వెనకబడిపోయాడో ఆ హేతువు ఆయనే చెప్పలేకపోవచ్చుగానీ, అది ఆయనకు మంచిచేసిందని మాత్రం "కాంచనగంగ" చూసినతర్వాత అని పించక తప్పదు. దర్శకుడికి ఏకాగ్రత కావాలి. అమాటకొస్తే ఏపనికైనా ఏకాగ్రత అవసరమేననుకోండి. దర్శకత్వం అన్నది మేధస్సుతోనేకాక, సృజనాత్మ

ఇది సమీక్ష కాదు

కతతోకూడిన కళానైపుణ్యం. అందువల్ల ఒకసారి ఒక్కదానిమీద దృష్టి, ధ్యానం బుద్ధి, శక్తి కేంద్రీకరించడంవల్ల నైపుణ్యం రాణిస్తుంది, ఏకకాలంలో మూడు నాలుగు చిత్రాలు నిర్మించే దర్శకుడు దేనికీ న్యాయం చేకూర్చలేకపోవడం సహజమే. ఎంతటి కళాబ్రహ్మలైనా అతీంద్రులు కాదుగదా.

తొలిచిత్రంలో ప్రతిభ కనబర్చిన చాలామంది దర్శకులు తర్వాత తర్వాత హీనంగా పరాజితులవుతున్నారంటే, అందుకు ఒక కారణం. వాళ్ళకు లభించిన. లేదా కల్పించిన. గిరాకి ఏర్పడటమే. దాసరి నారాయణరావు విషయమేచూడండి. ఆయన తొలిచిత్రం 'తాతా-మనవడు' లో గొప్ప దర్శకత్వ ప్రతిభ కనబర్చాడు, తర్వాత 'సంసారం సాగరం' లోనూ తనముద్ర వ్యక్తంచేయ గల్గాడు, అంతటితో చెల్లిపోయింది. ఒకేరోజున నాలుగు చిత్రాలకు పనిచేయాల్సిన అవసరంకూడా ఏర్పడింది. ఒక్కమాసి చేయగలిగా అనిపించేంతఎక్కువ పని అయింది. సహజంగా ప్రతిభ తగ్గుతుంది; ఏకాగ్రతతగ్గుతుంది; సృజనాత్మకత తగ్గుతుంది. అందువల్ల కొన్ని చిత్రాలు హీనంగా దెబ్బతిన్నాయి. వత్తిడితో, మానసిక శారీరకశ్రమతో పని చేయడంవల్ల అనుకొన్న ఫలితాలు రాక పోవడం సహజమేకదా.

మధుసూదనరావుకూ ఒకప్పుడు మంచి గిరాకీయే ఉండేది. అందువల్ల ఆయన చిత్రాలలో కొన్ని హీనంగా దెబ్బతిన్నాయి, ఈ చిత్రరంగంలో చిత్రం ఏమిటంటే ఒకచిత్రం విజయవంతమైతే దర్శకుడు ఆకాశానికిపోతాడు, ఆ విజయోత్సాహంలో ఒకటి రెండు చిత్రాలు దెబ్బతిన్నా లెక్కలోనికిరాదు, దాసరినారాయణరావు చిత్రాలు ఎన్ని దెబ్బతినలేదు! ఐతే ఆయన ఈ జయాపజయాలతో నిమిత్తంలేనంతగా పెరిగి పోయాడు. మధుసూదనరావు అంతగా పెరగకముందే పడిపోయాడు.

చాలాకాలంతర్వాత ఇప్పుడు 'కాంచన

—కొరవ 11వ పేజీలో

PHILIPS

PHILIPS All Types of


RADIO'S -

STEREO'S -

TWO-IN-ONES

Readily Available -

* *



CONTACT : Authorised Main Dealer :

REDDY & REDDY

Trunk Road, Nellore

Ph. : off. 3666 -

res: 5003

కరువు నివారణ సహాయ కార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరం తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడినాయి, ఆ వెంటనే ఈ నవంబరునెలలో ప్రజల ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు తీవ్రమైన నష్టంకలిగిస్తూ తుఫాను సంభవించింది,

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం బాధిత ప్రాంతాలలో ప్రజల ఇబ్బందులను తొలగించడానికి అనేక సహాయక చర్యలను ప్రారంభించింది.

కరువు నివారణ సహాయం :

- కరువుబాధిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు రు. 20 కోట్లు విడుదల చేశారు. కేంద్ర తాత్కాలిక గ్రాంటుగా రు. 20 కోట్లు.
- కరువుబాధిత ప్రాంతాలలో భూమిశిస్తు, రుణాలు, సెస్సులు (త్రైనేజి సెస్సు, ప్రత్యేక భూమి పన్నుతో సహా) వసూలు వాయిదావేశారు.
- ఈ ప్రాంతాల్లో ఆర్థికంగా బలహీనవర్గాల విద్యార్థులకు ట్యూషన్‌ఫీజు, ప్రత్యేక ఫీజు, పరీక్ష ఫీజుల చెల్లింపులనుండి మినహాయింపు.
- విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఉపాధి కల్పన పనుల నిమిత్తం రు. 25 లక్షలు మంజూరు చేశారు.
- ఈ జిల్లాల్లో తాత్కాలిక వ్యవసాయ ఉత్పత్తి ప్రణాళిక నిమిత్తం రు. 15 లక్షలు విడుదల చేశారు.

తుఫాను సహాయక చర్యలు :

- నెల్లూరు, ప్రకాశం, కృష్ణ, గుంటూరు, చిత్తూరు జిల్లాలలో తుఫాను సహాయక చర్యల కొరకు రు. 5 కోట్లు విడుదల.
- తుఫానులో మరణించిన ప్రతివ్యక్తి సమీప బంధువులకు రు. 2000/-లు ఎక్స్‌గ్రేషియా చెల్లింపు.
- పూర్తిగా దెబ్బతిన్న ప్రతి ఇంటికి రు. 250/-లు పాక్షికంగా దెబ్బతిన్న ప్రతి ఇంటికి రు. 75/-లు చెల్లింపు
- వరద బాధిత కుటుంబానికి 10 కిలోల చొప్పున బియ్యం సరఫరా.
- ఇల్లు దెబ్బతిన్న ప్రతి కుటుంబానికి ఒక జత దోవతులు, ఒక చీర, ఒక దుప్పటి సరఫరా.

యుద్ధప్రాతిపదికపై సహాయక చర్యలు

D. I. P. R. Letter No. 11/C4/84 Dated 16-11-84

ఆటోమాటిక్ జెరాక్స్

అతితక్కువ ధరలో పెద్ద అవసరమైన సైజులో వస్తువులు, డాక్యుమెంట్లు, రస్టిఫికెట్లు. ... 20 కాపీలు ... అందించడం.

ఆటో జెరాక్స్

రాధాకృష్ణ థియేటరు ఎదురు - నెల్లూరు

గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 1848

చిరకాల మన్నికనందించిన

EXIDE

బ్యాటరీలకు

గుప్తా ఏజెన్సీస్

ట్రంకురోడ్డు - నెల్లూరు

Phone : 3421

Res. 4553 PP - 4060

జెరాక్స్ (A.C) కాపీలకు, సంప్రదించండి "శ్రీనివాసం", రైస్‌మిల్లర్సు అసోసియేషను రోడ్డు

1444, 2508

వరి విత్తనం

మావద్ద రెడీగా వున్నవి గ్యారంటీగా మొలకెత్తును.

జనపాక రమణారెడ్డి

అల్లీపురం

ఫోను: నెల్లూరు 3522

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, నవాబుపేట మెయిన్ రోడ్, శివాలయం ముందువీధి లింగంబాయిపేటలోని వార్డు 1/590 నంబర్ 18 అంకణముల ఇల్లు. అన్ని వసతులు గలది అమ్మబడును. వివరాలకు అదే ఇంట్లో

-పీసుపాటి లలితమ్మ

ఏలూరు జిల్లాజడ్జివారి కోర్టులో

O. P. No. 268/84

శ్రీకరిదింటి పుల్లంరాజు S/o జానకిరామరాజు పైన ... గారు. -పిటీషనరు

శ్రీ అల్లూరి రామకృష్ణంరాజు

-రెస్పాండెంటు

S/o. శ్రీ రామరాజు, C/o. A. S. N. రాజు 1-9-312/A7, విద్యానగర్ హైదరాబాదు

ఈ రెండవ పిటీషనులు పైనట్ల 1) అల్లూరి కిరణ్‌వర్మ 2) అల్లూరి లక్ష్మీకృష్ణ ప్రియదీపిక (అనగా యీ రెండవలో రెస్పాండెంటు కుమారుడు మరియు కుమార్తె పిటీషనరు కుమార్తెకు కుమారుడు కుమార్తె) లకు పిటీషనర్ను గార్డియనుగా అపాయింట్ చేయవలసిందని పిటీషనరు కోరుచూ పిటీషను దాఖలు చేసినందున అందుపై ఎవరికైనా ఆక్షేపణ ఉన్నయెడల తేది 17-12-84 ఉదయం 11 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలసినదిగా యిందుమూలముగా తెలియపర్చడమైనది.

—సాలిపేట వరసింహరావుగారు పిటీషనరు తరపు అడ్వొకేటు

గండవరం పేరుతో బోలెడు చరిత్ర!

గండవరం పేరువెనుక బోలెడంత చరిత్ర దాగివుంది. 1888 నాటి 'Places Names' అనే గ్రంథంలో Gandu = great; Puram = Town అని చెప్పబడివుంది.

విజయనగరరాజులనాటి ఉదయగిరి శాసనాలు తెలుపుతున్న ప్రకారం "ఉదయగిరి రమునాయక అనేవారు, గండవరం ఊరును నెల్లూరు ... వద్వేలు నరియవల్లి రాపూరు కందుకూరు పొదిలె తెలగిరి తెగిన ఉదయగిరి రాజ్య నగరం నుంచి "కులోత్తుంగచోడపురం" అనే కాంతనారాయణపురం అదీకూడా వుందని తెలుస్తుంది. మనుమసిద్ధి తండ్రి గండగోపాలుడనే బిరుదుకూడావుంది. అతని కాలపు 'ఎర్రసిద్ధన'. ఈ రాజ నమస్త పేరు. మహాప్రధాని అయిన "గొల్లన అంది బియ్యపునాయకునకు బిరుదు" "గండరగండ వంచిక పుండరీక షండ మార్తాండ చోడమహారాజ రాజ్యప్రతిష్ఠ" ఇతని ఆశాసనం ఆత్మకూరు తాలూకా మహిమలూరులో వుంది.

'గండర గండడు' అంటే వీరుల

ఊరూ పేరు ★ వావింటపర్తి కృష్ణరావు

హెచ్చువారియైన వ్యక్తి లేదా మొదలగు అహితులు మొదలైన వంచాయితులవారు ఉండిపెట్టియిచ్చినవో" అనివుంది.

'గండవరం' ఉదయగిరీశ్వర దేవాలయ శాసనంలో "ప్రోలిరెడ్డి పల్లం ఉరుం వనుమరీశ్వరలింకండు'చే శాసనమై ప్రాకరంగ 'బొంతవాతను' గ్రామంలకని, అందు తటాకముకట్టించి, లోకమెరుగంగ దానికి దామనగరంలని పేరిడి ఆ యూరును ఉదయగిరీశ్వర దేవునకు తమ తల్లి కట్టాది బొమ్మ ధర్మంగాను" ఇచ్చినట్లు చెప్పబడివుంది.

1182-83 నాటి మరొక శాసనంలో ప్రోలిరెడ్డి 'ప్రతుగండవరం' అనే మంచి గ్రామమును 'అల్లంతిరుకాళదేవుని' నుండి పొంది మార్గలి' సంవత్సరం 1104 పల్లీశ్వరస్వామికి యిచ్చినట్లు చెప్పబడి వుంది. అల్లం తిరుకాళదేవరాజు (అల్ల-తిల్లమ) మనుమసిద్ధి తాత గారు. ఇతడు మామ గారగు తిరుకాళదేవ మహారాజునుండి కొంతరాజ్యాన్ని పొంది కంచినుండి పరిపాలించాడు. ఇతని ధర్మ శాసనాలు జిల్లాలో అనేకం వున్నాయి.

అక్కడనే ఒక తమిళ శాసనంలో త్రిభువన చక్రవర్తి కులోత్తుంగ చోళదేవుడు మహాదేవునకు, ఆయన నవ తి ఉదయకాలానికి 20 పట్టుల మా గా డి భూమిని 'చోడవరం' లో దానంచేసినట్లు చెప్పబడి, ఈ దానాన్ని కతించినవారు అంతకు ఇదింతలు పాపంచేసినవారితో సమానమని చెప్పుతున్నారు. ఈ భూమిని 'కంబిప్పావముదిదేవు' ఎకి దారాపూర్వకముగా సమర్పించి శాంతముగా అమత్ ఏందమన్నారు.

అక్కడిదే మరొక శాసనంలో 'మూలస్థానము'లోని 'కులోత్తుంగ చోడపురం' అనబడే 'కాంతనారాయణపురం' లోని దేవుని తిరునాళ్ళకు మూడుపూటల అన్నసైవేద్యమునకు, మఠం లోని యోగుల భోజనానికి, పవిత్రమైన పూల తోట కల్పించువారికి 6 'హోరీల' మెట్ట భూమిని, ఆగ్రామస్థుల విన్నపమేరకు మన్నించి కులోత్తుంగచోడుడు ప్రదత్తారితో దానంచేసినట్లు చెప్పబడివుంది.

1613-14 నాటి శాసనంలో వెలుగోటి వెంకటపతి నాయనింవారు 'అఖండ కోటి బ్రహ్మాండనాయకులైన' గండారం "గోపాలదేవునకు గురువులు" తిరుమల తాతాచార్యులువారికి, 'శివ' ఏలే వెంకటపతి నాయనింగారికిని, తమతల్లి "తర్మాయమ"గారికిని పుణ్యం కలగునటుగాను "శిలాప్రాకారం" కట్టించెనని చెప్పబడి వుంది.

పై శాసనాల పరిశీలిస్తే, గండవరానికి తెల్లా కూరుడు; గండగోపాలుడంటే కూరగోపాలుడని అర్థం. కనుక గండావరం గండరగండ గొల్లన ఇండిబియ్యన నాయకుని వరంగానో, గండగోపాలబిరుదాంకితుడు తిరుకాళదేవ మహారాజు పేర 'గండగోపాలవరం'గానో ఏర్పడి, వ్యవహారదోషంలో గండావరం "గండవరం" అయివుంటుంది.

జనవాణి

(8 వ పేజీ తరువాయి)

లకు దిగుతారు. ప్యాసింజర్ రైళ్ళలో ఈ మోసం ఎక్కువగా జరుగుతున్నది. పర్లెటూళ్ళ ప్రయాణీకులు వీరికి భయపడి చేతిలోవున్నవిఇచ్చి దిగిపోవడం మామూలైపోయింది.

రాపూరు రూట్‌లో కొన్ని బస్సులో కూడా ఈ మోసం జరుగుతున్నది. పోలీసు అధికార్లు వీరిని ఒకకంట కనిపెట్టాలి.

నెల్లూరు —పి. ఆర్. రావు

గ్రామాధికార్లకు ప్రత్యామ్నాయమేది?

గ్రామాధికారుల స్థానంలో వహాయకులను నియమిస్తారు. వారు గ్రామంలో వుంటరు. వారానికొకరోజుకూడా కన్పించరు. వారి దగ్గర సర్వే సెంబర్లులేవు, పట్టాదంబర్లు తెలియవు. పీర్డ్ బుక్, అడంగల్ వంటి రికార్డులులేవు బ్యాంకిలో అప్పుకుపోవాలన్నా, ప్రభుత్వానికి వమర్పించవలసిన వివిధ సర్టిఫికేట్లు తెచ్చుకోవాలన్నా, భూమికిహద్దు తగాదాలేర్పడినా ఈ రికార్డు అత్యవసరం. కానీ అవి దొరకవు. ఏదెవ్వవనినతినా కాళ్ళా కాళ్ళరుచుట్టూ ఏలేటి వహాయకుడి ఇంటి చుట్టూ తిరిగితిరిగి ప్రాణంపోసారి పోతున్నది. గ్రామాధికారులను తీసివేసినప్పుడు వారికి ప్రత్యామ్నాయంగా వియమించిన ఉద్యోగులచేత వక్రమంగా పనిచేయించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద లేదా?

గ్రామాధికార్ల వ్యవస్థను రద్దు చేయటం అవసరంకావచ్చు; కానీ దానికి ప్రత్యామ్నాయం లేకుండా రద్దుచేసివారేవి గ్రామాలను గాలికి వదలడం వివేకవంతమైన చర్య అవుతుందా?

—నేదురుమల్లి సురేంద్రబాబు
వాకాడు

మేము-మీరు

(8 వ పేజీ తరువాయి)

కూడా వర్కటించారట, ఒకనాడు నెల్లూరునుండి పోలూరుకు మేనాలో వెళుతుండగా ఒక ఆడపడుచు ఎదురైందట. శ్రీవారు ఆమెనుపిలిచి 'పిడతా! పోలూరుకు దోవెట్లు?' అని అడిగారు. పిడతా అని సంబోధించడంలోని హేళనను గమనించి ఆ యువతి కోపంతో 'గాదిదా! ఈ దొంకలో' అన్నదట. నాటినుంచి ఆ వూరికి పిడతాపోలూరని ఆ గ్రామానికి వెళ్లే దోవలోవున్న దొంకను గాడిద దొంక అనీ వాడుకలోకి వచ్చింది. ఈ కథలో నిజమెంతో కానీ వాడుకలో ఉంది.

నెల్లూరు. —గాయత్రి

ఎలిజీ

నాగభైరవ కోటేశ్వరరావు

ఆకాశం చిరిగిందట!
అవని గుండె పగిలిందట!
అమ్మా! ఇందిరా! నీవాక
బొమ్మగనే మిగిలావట!

తంతె చేసు మేసిందట!
మంచి చేల కొరిగిందట
వంచనతో మతమౌఢ్యం
పొంచి విన్న మింగిందట!

శిలువ మీద ఏసుక్రీస్తు
శిరము వంగినది ఎందుకు?
అబ్రహాము లింకను తన
అనుచేలు జాపిన దెందుకు?

జాతి తాత, శాంతి దూత
జగతి వ్రాలినది ఎందుకు?
మతజెంచితినమ్మా ఆ
మతమౌఢ్యం పెనుచిందుకు—

మతదాయుధముల జేయుట
మనిషి చేసినట్టి తప్పు
మహనీయుల మూంగిట్లో
మానవతకు గొప్ప ముప్పు

ఇది చరిత్ర పునరావృతి
ఇది చరిత్రకే అప్రతిష్ఠ
కావ్యమెంత మెదిగినమా
రావణట్టి దుష్కృతి—

అంబరాన్ని చుంబించే
ఆకయాల గొడుగు క్రింద
నెవతమ్మా నీ యెత్తున
తెదిగిన నీ దేశమంతు —

ఈ శాశ్వతి అందానికి
ఎంత కీర్తి తెచ్చినావు
ఇదటనున్న అస్త్రాత్రం
తెంత శాంతి నిచ్చినావు —

చిరుగాలికి వాలె నీవు
చెలిమి నెంత చూపినావు
విరిచాలను దోచి వరి
మళ మెంతో పంచినావు

ఎన్ని యుగా లేగిన నీ
పున్నెము చెరకదు చెరగదు
ఉన్నతమౌ నీ సేవల
ఉదధి ఎప్పుడును యింకదు

త్వరపడండి స్త్రీలకు చక్కటి అవకాశము

సింహపురి A N M మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్

(మహిళల) శిక్షణశాల

(Recognied by Gotv of A.P.
APNML SMPHW 2111-84)

దయాబిటిక్ కేర్ సెంటర్ పొగతోట. నెల్లూరు.

పైన తెలిపిన కోర్సులో చేరు అభ్యర్థులకు దరఖాస్తులు ఇవ్వబడుచున్నవి

ఆఖరు తేది 30-11-84

విద్యార్హతలు: 10 వ తరగతి పాసైయుండవలెను.

వయస్సు: 17 సంవత్సరములు పూర్తియుండవలెను.

స్టయిఫండు. హాస్టలువసతి కలదు. అప్లికేషను రుసుము రు 10లు.

సీట్లు పరిమితము.

ఎస్. వి. సుబ్రమణ్యం — డా. పి. మోహనరావు
ప్రిన్సిపల్ & ఎక్జిక్యూటివ్ డైరెక్టర్. — కరెస్పాండెంట్.

WANTED

1. One Medical Representative, Who can book orders from Doctors, Nursing Homes and Hospitals etc.

2. Assistant Representatives, One Manager! To work in a financial corporation having service of not less than two or three years experience in running Chit Funds, Schemes and other finance transactions, preferred.

Candidates are requested to send their service particulars, education qualifications and the minimum salary expected, to the below address immediately.

Andhra Pharma Distributors & Co.
Whole-sale Dealers in Medicines
14/452, Trunk Road - NELLORE

నివాళి

వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్

కంటిపాపను కనురెప్ప కాటువేసింది
కరకు గుండెతో కంచె చేనుమేసింది
గులాబికే ముళ్ళు గుచ్చుకున్న వైనము
కాదనలేనిశక్తి కలకలించినదీమాట
వాక్కుకార్చింది ఇంధికముకాదు
భరతజాతి సెలయేన్న కాంతికిరణ గుండెలదాన్ని
వాల్లకార్చింది ప్రియకాన్పుదికాదు
దారితీసిన త్రవణం వ్యవస్థవీదీరమ్మహాన్యన్ని
ఆమె ఇందిరమ్మ —
అమృతసర్గాం పాటల 'అమ్మ'
అమృత జనతకార్చికర వట్టగామ్మ
ఆమె జాతికి ప్రియతమనేత
ప్రపంచశాంతికి పరిశ్రమించిన శాంతిదూత
కదవానికి కొండవ్వేవాక్యము
కన్నెరతో కంచరకెట్టిన కాటమాత
అనతిపన్ప్రపంచికి నవచైతన్యవాహిని
శాంతిధాత దాగ్ధదిరాత్ సమసమాజనిర్మాత
ఆ జాతిగుడాల పిక్కెపాగ్నికి బలియై మాడిపోయింది
ఆ శతవర్ష మాతృకానికి గురియై జారిపడిపోయింది
మహోన్నతపు మదిగారికి మానవతామదీపం
మరిగిపోయింది.
అనవ్యూదయప్పు స్మృతివదాన విలపించిదిర
చెరిగిపోని చరిత్రగా వెలిగిపోయింది
మన ప్రియతమ ప్రియదర్శినిస్మృతికి
ఏది–విలువైన నివాళనం?
పత్రికా–వందాపాలాశావు
అశ్రుతర్పణాలు – ఆగ్రహావేశాలాకావు
మాలలుమందారాయా స్మారకమందిరాయాకావు
ఆమె అవిశ్రాంతంగా చింతిస్తూ మిగిల్చిన
అసంపూర్ణ నవభారత చిత్రాన్ని
సర్వాంగసుందరంగా దిద్దితీర్చాలి
ఆ అపూర్వతరోశక్తి అవసరతమూ వ్యవస్థించి
అహరహమూ శ్రమించి పెంచిన
సమగ్రతాభావనన్నీ, జాతీయతామతవనన్నీ
శత్రుదుర్భేద్యంగా, సురక్షితంగా మార్చాలి
అదే ఆ నేతకు అర్పించాతరతనా?
అర్పించగం అవలైన నివాళి

హెలికాప్టర్ నుండి...

(6 పేజి కొరవ)

తెలుసుకేరుగానీ, ఒకగ్రామంలో జనం 20 రోజులనుంచి కూడా తుపాను వెల్లువ పైన నిలబడి వున్నారు. క్రింద పొడిగావుంటే నేలలేదు, కూలిపోని గుడిసేలేదు.

పులికాట్ సరస్సులో ఇంకా మానవ జాతి మిగిలిందంటే ఆశ్చర్యమే హెలికాప్టర్ వెళ్ళిన ఏడెనిమిది దీవులలో పరిస్థితి ఎంతదారుణంగావుందీవర్ణించలేము. ఈ దీవులు తుపానుదెబ్బ. ఉప్పెనదెబ్బ కూడా ఉచిమూదినట్లున్నాయి. నరమ్ము ఉప్పొంగి, ఈ దీవులను ముంచెత్తినట్లుంది. ఇప్పటికీ సగంపైగానేలనీళ్లలో మునిగివుంది. అవనాసంవుంటేచోట జలప్రళయం వృష్టించిన విధ్వంసం కళ్ళకు కట్టినట్లు కన్పిస్తుంది.

ఒక్క చిన్న దీవిలో కట్టుగుడ్డంతో మిగిలిన మనుషులుతప్ప ఇళ్ళు కన్పించలేదు, చుట్టూనీరు, అక్కడక్కడా కొంత ఎంత పరిమాణంలో ఇసుక దిబ్బలు, అగాధాలవంటి నేలకుతలు, వాటిమధ్య దిక్కుదిక్కుమాటుదిబులపడివున్న బెస్తరకుటుంబాల రేవిపట్టుంది. ఆ దృశ్యం చూస్తుంటే, కెట్టా అని చెప్పరగిన వృత్తం సంతతి, మొత్తం నేళుతోసహా కుళ్ళిపోయి కొట్టుకుపోయివున్నాయి, చిన్నచిన్న మొక్కలను, పెరికినా ఆశలేదు, గాలి ఉధృతికి అతులెగిరిపోయి, కొమ్మలు మాత్రం మిగిలాయి. అవికూడా మంటలో వేసి కాల్చినట్లు నల్లగా కమిలిపోయి వున్నాయి. ఆ నిర్భాగ్యజనులు పాపం, కూలిపోయిన కొమ్మలు ఏరిచి, గుడిసెలు వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీహరికోట దీవిలో ఇళ్ళన్నీ కాంక్రీటు నిర్మాణాలు కావడంవల్ల, అవేవీ కూలలేదు. రాకెట్లు ప్రయోగించేచోట పెద్ద ఆపద్ కూడా ఏర్పడలేదు. అయితే సూళ్ళూరుపేటకు, శ్రీహరికోటకు మధ్య వుంటే విడివాటిరోడ్డుమాత్రం ఘోరంగా వుంది. చెక్కచోట్ల వంతెనలు కూలిపోయాయి, అక్కడక్కడా వరదప్రవాహం రోడ్డుకన్పించకుండా పారుతున్నాయి. రోడ్డుమొత్తం గుంటలు, గండ్లుపడివుంది. కేంద్రానికి బయట సదుపాయికిమన్న ఒకే ఒక దారియిది, దాన్ని దక్కబరచడానికి నెలలకాలం పడుతుందనిపిస్తుంది.

సూళ్ళూరుపేట నాయుడుపేట మధ్య ఉటిరోడ్డు పరిస్థితికూడా అంతకంటే మెరుగుగాలేదు, ఎన్నిచోట్ల గండ్లుపడి వున్నాయో, ఎన్నిచోట్ల రోడ్డుకన్పించకుండా కొట్టుకుపోయిందో లెక్కపెట్టలేము ఆ రోడ్డుపని ఇప్పటివరకు మొదలుకాలేదు, సైన్యం దిగనిదే అది రిపేరుకాదు.

రైల్వేపట్టాల పరిస్థితి మరీ దారుణం, కొన్నిచోట్ల కర్రవుల్లలలాగా వ్రేలాడుతున్నాయి పట్టాలు.

తీరగ్రామాలతో వెన్నం కొయ్యవద

సినీ జీవులు

(8 వ పేజి కొరవ)

వడ మహానుభావులై వరిపున్నాయి నమ్రానికి పైన్యమారంలో ఇసుకలో కూరుకొనిపోయి వున్నాయి.

గెల్చారంటే, అది సినిమా గ్లామరేకదా!

ఆ ఆశతోనే ఇప్పుడుకూడా కొంతమంది సినిమారంగంనుంచి రాజకీయరంగానికి ఎగబ్రాకాలని చూస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెసు టికెట్ మీద నటుడు కృష్ణంరాజు పోటీచేయాలని ఉవ్విళ్ళూరుతున్నారట అయనకు ఇటీవల బొబ్బిలిబ్రహ్మన్న చిత్రంలో పెరిగిన గ్లామరు, ప్రతిష్ఠలను పరిగణనలో వుంచుకొని కాబోలు, కాంగ్రెసు నాయకులు కూడా అయనకు టికెటు యివ్వడానికి సుముఖంగా వున్నట్టున్నారు. కృష్ణంరాజు పోటీచేయడమే జరిగితే, గెలుపువిషయంలో రెండు అభిప్రాయాలు లేవు. అంతరికంటే ఎక్కువమెజారిటీతో గెల్చినా ఆశ్చర్యంలేదు.

నిర్మాత డి.వి.ఎస్. రాజుకూడా పోటీ చేస్తారా అనేమాట వినబడుతూంది ఆయనది రాజకీయాలతో సంబంధంవున్న కుటుంబం. అందువల్ల అయన రాజకీయాల్లో దిగినా, అది సినిమా గ్లామర్ ప్రభావం అనడానికిలేదు.

మరి తెలుగుదేశం పార్టీ తరఫున ఎవరైనా లోకసభకు పోటీచేస్తారా. అనే ప్రశ్న వుంది. తెలుగుదేశంపార్టీ యిప్పటికే ఒకసినీనటుడ్ని- రావి గోపాలరావును- శాసనమండలిసభ్యుడు చేసింది. ఇక పార్లమెంటుకుకూడా ఎవరినైనా పంపదలుస్తుందా? ఆ అవకాశాలేదు లేనట్టే.

పోతే కృష్ణ పోటీచేస్తారా-అనిఅడుగుతున్నారు చాలామంది, కృష్ణకు రాజకీయాల్లో దిగాలనే ఉబలాటం లేకపోలేదు గానీ, ఇది అదనుకాదని తెలుసు పైగా పార్లమెంటుమీద అయన దృష్టి వుండకపోవచ్చు.

రాజకీయాలపట్ల ఆసక్తి చూపుతున్న మరొకప్రముఖుడు దాసరి నారాయణరావు అయన దినపత్రిక పెట్టారంటే, దానివెనుక కోరికలంటూ లేవంటారా? ఐతే పత్రిక యింకా వెలువడకముందే, అయన రాజకీయాల్లో దిగకపోవచ్చు. పైగా అయన కిప్పుడు చాలాచిత్రాలున్నాయి, అవన్నీ అటుంచి ఎన్నికల్లో దిగేంతటి తొందరపాటు వ్యక్తిత్వంకాదు అయనది. ఐనా అయన దృష్టికూడా పార్లమెంటుమీద వుండకపోవచ్చు.

మొత్తంమీద కృష్ణంరాజు, మరొకరిద్దరు ఈసారి పార్లమెంటుకు వెళ్ళడం- కనీసం ఎన్నికలలో పోటీచేయడం పరకైనా ఖాయమనే అనిపిస్తూంది.

కాంచనగంగ

(9 వ పేజి కొరవ)

గంగ' లేదు, చిత్రం బాగుంది. బాగుంది అని అంటే ఇక్కడ సగటు తెలుగుచిత్రం ఏస్థాయిలో వుందో ఆస్థాయిలో వుందనిమాత్రమే అర్థంచెప్పుకోవాలి, నాటకీయతవుంది, కన్నీరు తెప్పించలేని యువతి కథ- ఒక తీవ్రమైన సామాజిక సమస్యను- ప్రహసనంగామార్చి హాస్యానికి ఉపకథగా వాడుకోవటం ఘోరమైన నేరమేఅయినా- ఇంకా అటువంటి లోపాలు అనేకం వున్నా- మొదటచెప్పినట్లు సగటు ప్రేక్షకుణ్ణి ఆకట్టుకునే అంశాలు అనేకం ఇందులో వున్నాయి. పైగా అవి ఏవీ మోతాదు మించకుండా, సన్నివేశాలకు తగినట్లు కల్గించేవిధంగా చిత్రీకరించారు కూడా.

ఇది మధుసూదనరావుగారి నిజమైన నర్తి,బాగావ్యవహరివుండడంవల్ల, ఆలోచించడానికి, చిత్రాన్ని ఊహించడానికి అవకాశం వుండడంవల్ల 'కాంచనగంగ' బాగావచ్చిందని నా అభిప్రాయం దర్శకుడికి ఊహాశక్తికావాలి, కథను తెరమీదికి ఎట్లామలుచుకోవాలో, ఎట్లాచిత్రీకరించాలో, ఏ రూపం కల్పించాలో ముందుగా ఊహించుకోగలశక్తి వుండాలి, అది ఎంతబాగావుంటే అంతమంచి దర్శకుడు కాగలడు. మన దర్శకులలో చాలామందికి ఆ శక్తిలేకపోలేదు;కానీ ఎవరోఎవరికీ తమ ఊహాశక్తి. వినియోగించి చిత్రం నిర్మించే వ్యవధి ఉండకపోవడంవల్లనే ప్రతిభావంతులైన దర్శకులుకూడా విఫలమవుతున్నారు. అందువల్ల చిత్రరంగం ఒక జూదం అవుతుంది.

—ఇదీ 'కాంచనగంగ' నేర్పే గుణపాఠం.

పల్నాటిపులి

(9 వ పేజి కొరవ)

గాని దర్శకత్వంలోని విసుర్లుగాని కనుపించవు. అలాగే చిత్రంచివరన పతాకసన్నివేశంలో రిక్షావారివలయంలో చిక్కుకున్న కైలాసాన్ని రాజు హింసించి కాకదమ బార్యగా అంగీకరించేట్టుచేసిన విధానం సిల్లీగావుంది,

ఒక రిక్షావాలా, అందులోనూ చదువుకున్న యువకుడు, పీడి నిజాయితీకి ఎందులోనూ తీసిపోని రాజు, కాలేజీ అమ్మాయి రాజీ దీకవిప్పేని ఆ చీరను తన మెడలో వేసుకొని ఆమెతో హేళనగా ప్రవర్తించటం చాలా అసభ్యంగావుంది. ఒక అభ్యుదయ యువకుడు చెయ్యవలసిన పనికాదిది. హాస్యంకోసం పాత్రౌచిత్యాన్ని మరచిపోయారు.

కోర్టుసీన్లలో సాయిబాబా హాస్యం కోసం అర్థంలేనిదిగా మాట్లాడించడం పరిహాస్యాస్పదంగా దర్శకులకు, ఈ చిత్రం లోనూ రాజు ఆ కోవనే అనుసరిస్తారు, ప్రతి రెండుడైలాగుల తర్వాత ఒక ఫైటింగు ప్రతి పది డైలాగులతర్వాత ఒక డ్యూయట్ చొప్పించారు దర్శకుడు. వీటి మోతాదు ఎక్కువ కావటంతో మొహం మొత్తినట్లనిపిస్తుంది,

బాలకృష్ణ స్టెప్స్ డాన్సుల్లోను, ఫైటింగుల్లోను చలాకీగా కనువించారు, చిత్రానికి చిత్రానికి ఆతనినటనలో పెరుగుదల కనుపిస్తూవుంది, భానుప్రియ, శ్యామలంగారి పాత్రలు చిన్నవైనా బాము న్నామనిపించారు. ప్రమీల బాగానటించింది. సత్యనారాయణ, జగ్గయ్య వారి పాత్రలను చక్కగా పోషించారు.

వేటూరి బ్రదర్సు కర్మాగారం కొన్నిచోట్ల మాటలను యీ సెలుగా త యారు చేసింది. వేటూరి పాటల్లో ఒక్కటీ చెప్పుకోదగ్గదిలేదు. చక్రవర్తి సంగీతం రుచించలేదు, అది పాటలరికార్డింగుకో లోపమో లేక సినిమాహాలువాళ్ల పాట వచ్చినప్పుడంతా వాల్యూమ్ పెద్దదిచేశారో తెలియదుగాని ప్రతి పాటా చెవులకు చిమ్మెక్కించింది. నవకాంత్ ఫోటోగ్రఫీలో ప్రత్యేకతలేదు.

పతాకోసం స్టెప్ డాన్సులు, ఫైటింగులు చూడాలనుకున్నవారు యీ చిత్రం చూడవచ్చు.

ఇల్లు అమ్మబడును

కావలి బస్టాండ్ కన్యకాపరమేశ్వరిసిటీలో డోర్ నెం. 3-10-8 గల ఇల్లు అమ్మబడును

సంప్రదించండి:
డా. వి. వి. నంబి M.B.B.S;
ఫోన్: 4008
22-26-బి, బాలాజీనగర్ - నెల్లూరు

నెల్లూరు అఫిషియల్ రిసీవరు కోర్టులో

కావలి సబ్ కోర్టు ఐ. పి. 10/84

షేక్ బాదర్ మొహిద్దీన్ S/o వికార్ సాహెబ్ గట్టుపల్లి —ఇన్‌సాల్వెంటు

పైన జెప్పిన ఇన్‌సాల్వెంటు కావాకు దూముంచ ఫసలీ 1394 అనగా 1-7-84 to 30-6-85 వరకు కౌలు యీలము నెల్లూరులో ఈ అఫీసువద్ద నావల్ల 24-11-84 తేదీ పగలు 2 గంటలకు బహిరంగముగా యీలముగా వేయబడును పాటదారులు ఆ స్థిరాస్తి ఈ అఫీసు వివరణలో తెలుసుకొనవచ్చును.

—వి. అంకిరెడ్డి అఫిషియల్ రిసీవరు.

కోవూరు ప్రి: డి॥ ము॥ కోర్టులో

E. P. No. 34/84

O. S. No. 188/80

సుదర్శన్ చిట్ ఫండ్స్. నెల్లూరు బ్రాంచి —వాది DHR.

కె గోవిందయ్య వగైరా —ప్రతివాదులు J Drs.

J. Drs. లకు రూలు 66 నోటీసు

To

1) కె. గోవిందయ్య. C/o రమణయ్య టింబర్ మర్చంట్. కంట్రాక్టరు సంతపేట నెల్లూరు.

2) కురవి కామయ్య S/o కోటయ్య, A. V. పెన్‌స్టోర్సు A. C. బిల్డింగ్సు వద్ద ట్రంకరోడ్డు. నెల్లూరుఅనువారలకు

D. H. R. పైనందరు డిక్రీ నిమిత్తం దావాలో వస్తువర్కి పొందియున్న మీ చెందిన స్థిరాస్థులను వేలం వేయించమని పిటి. E. P. దాఖలుచేసి వున్నందున వరదు యీలం షరతులు నిర్ణయించుటకుగాను మీరు నోటీసు నిమిత్తము తే 30-11-84 దికి వాయిదా వున్నది. కనుక మీరు ఆ దినం ఉదయం 10 గంటలకు పైకోర్టుకు హాజరై, మీకుగల ఆక్షేపణలు తెల్పుకోనియెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

—ఇ. విష్ణుశర్మ
DHR, తరఫు అడ్వొకేటు

అడిషనల్ డి. ము. కోర్టు, తిరుపతి

S C No. 107 of 84

M/s S. D. R. S. I.
Represented by its Secretary, Tirupati —వాది

చాకిగండ్ల ఈశ్వరయ్య S/o పోతన్న హార్యపంతం గ్రామం కళ్ళనకం తాలూకా అనంతపురం జిల్లా —ప్రతివాది

వాదికి ప్రతివాది వలన రావలసిన మొత్తం రూ॥ 392-47 లన్ను॥ వడ్డీ దావా ఖర్చులు వగైరాలు రాబట్టుకొను టకుగాను పై దావా దాఖలుచేయబడి ప్రతివాదిపై కోర్టుకోహాజరై ఆక్షేపణలు తెలుపుకొనుటకుగాను వాయిదా 7-12-84 తేదీన పగలు 11 గంటలకు వాయిదా వేయబడివున్నదని తెలపనైనది.

— వి. రమణయ్యశెట్టి
వాది వకీలు.

EDITED, PRINTED & PUBLISHED BY N. SREE RAMAMURTHY AT THE ZAMIN RYOT PRESS, THIPPARAJUVARI STREET, NELLORE (A. P.)

జిల్లా జీవితంలో నిప్పులుపోసిన తుఫాన్



బొమ్మల వివరణ 6 వ పేజీలో